
CHAITHANYA RATHAM TUESDAY 28 MARCH 2023 https://www.telugudesam.org/



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

రాష్ట్ర భవిష్యత్ కోసం, మీ పిల్లల భవిష్యత్ కోసం నేను ధర్మపోరాటం చేస్తున్నాను. మీరంతా నాతో కలసి నడవండి. నన్ను నడిపించండి. వైసీపీ పాలనలో వ్యవస్థలు అన్నీ నాశనం అయ్యాయి. అందరూ సమిష్టిగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతున్నాయ్!

- నారా లోకేష్

- జగన్‌ది చెత్తపాలనని వైసీపీ ఎంఎల్‌ఏ లే అంటున్నారు
- వైసీపీ నాయకుడి పొలంలోనే గంజాయి పంట
- ఎపిని అప్పులప్రదేశ్‌గా మార్చేశారు
- రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్
- యువగళం బహిరంగ సభలో వైసీపీపై విరుచుకుపడ్డ నారా లోకేష్



యువగళం ధాటికి తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతున్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి ఇచ్చిన షాక్ కు జగన్‌కి 104 డిగ్రీల జ్వరం పట్టుకుందన్నారు. వైసిపి దుకాణం బంద్ అవ్వడం ఖాయమని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం పెనుకొండ నియోజకవర్గం గుమ్మయ్యగారిపల్లి బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించారు. ఫ్యాక్షన్ రూపంలో సమాజాన్ని పట్టి పీడిస్తున్న అరాచక శక్తులను అణిచివేసిన అనంతపురం ముద్దుబిడ్డ పరిటాల రవీంద్రను ఎమ్మెల్యేను చేసి అసెంబ్లీకి పంపిన ప్రాంతం ఈ పెనుకొండ అని లోకేష్ పేర్కొన్నారు. వైసిపి ఇప్పుడు రెండు వర్గాలుగా విడిపోయింది. ఒకటి రాజారెడ్డి వర్గం, రెండోవది అంబేద్కర్ వర్గం. రాజారెడ్డి వర్గం కి అధ్యక్షుడు జగన్. అంబేద్కర్ వర్గంకి ఉండవల్లి శ్రీదేవి అధ్యక్షురాలు. వైసిపిలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలు, అవినీతి గురించి తెలుసుకొని అందరూ బయటకి వస్తున్నారు అని లోకేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ గారి వర్గం బలం పెరుగుతుంది. రాజారెడ్డి వర్గం బలం తగ్గుతుందన్నారు. జగన్ పరిపాలన చెత్త పరిపాలన. ఈ మాట నేను అనడం లేదు వైసిపి ఎమ్మెల్యేలే అంటున్నారు. పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా. వచ్చే ఎన్నికల్లో వైసిపి ని రాష్ట్ర ప్రజలు పూర్తిగా డిస్మిస్ చేస్తారు అని వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. బానిస సంకెళ్లు తెంచుకున్నా. డా.సుధాకర్, డా.అచ్చెన్నని చంపినట్టు నన్ను చంపాలని చూస్తున్నారు. జగన్ ఇళ్ల పథకం

II, III లో

## అన్నీ గెలిచి 'చంద్రన్న'కు కానుకగా ఇస్తాం

- టిడిపి గుంటూరు నేతల సమిష్టి ప్రతిన



గుంటూరు టిడిపి నేతలతో కన్నా ఆత్మీయ సమావేశం

దశాబ్దాల తర్వాత కన్నా ఇంటికి రాయపాటి

క్షేత్రస్థాయిలో టిడిపి శ్రేణులకు బలమైన సంకేతాలు


చంద్రబాబు, లోకేష్ లకు బాసటగా నిలవాలని నిర్ణయం

తటస్థ వర్గీయులలో టిడిపి పట్ల సానుకూల చర్చ




గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఒక మంచి సంప్రదాయానికి నాంది పలికారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 17 అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులు సమిష్టిగా సమావేశమై రానున్న ఎన్నికలలో 17 అసెంబ్లీ, 3 పార్లమెంట్ స్థానాలలో విజయం సాధిస్తామని ప్రతిన బూనారు. అన్ని స్థానాలలో విజయపతాక ఎగురవేసి పార్టీ అధినేత చంద్రబాబు కు కానుకగా ఇస్తామని వారు వెల్లడించారు. జిల్లాలోని సీనియర్ నాయకులందరూ ఓకే చోట సమావేశం అయి పార్టీ గెలుపు పై ధీమా వ్యక్తం చేయటం, పార్టీ శ్రేణుల్లో మనోస్థైర్యం పెంపొందించేందుకు దోహదపడింది. ఇటీవలే పార్టీలో చేరిన సీనియర్ నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ ఆ దిశగా చొరవ చూపటం పట్ల టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పార్టీ లో చేరినక్షణం నుంచి కన్నా ఏ విధమైన అరమరికలు లేకుండా పార్టీలో అందరితో కలుపుకు పోయే రీతిలో వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా గుంటూరు జిల్లాలో కన్నా, రాయపాటి వర్గాలు దశాబ్దాలుగా రాజకీయ ప్రత్యర్థులు గా వున్నారు. ఒకే పార్టీలో వున్నప్పటికీ వారిరువురు మధ్య అంతగా సఖ్యత లేకపోవటం బహిరంగ రహస్యమే. రాష్ట్ర విభజన అనంతరం రాయపాటి టిడిపి లో చేరిపోయారు. కన్నా కాంగ్రెస్ లోనే కొనసాగి అనంతరం బిజెపి లో రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు మాత్రమే రాష్ట్ర భవిష్యత్ కాపాడగలరు అనే ఉద్దేశంతో టిడిపి లో చేరారు. రాష్ట్రంలోనే సీనియర్ నాయకులలో ఒకరైనప్పటికి టిడిపిలో ఒక సాధారణ కార్యకర్తగా, నిబద్ధత గల నాయకునిగా కన్నా వ్యవహరిస్తుండటం విశేషం. అంతేగాక ఇప్పటి వరకు

III లో



ఈ గవర్నమెంటులో పాపం మన ఎమ్మెల్యేగారికే దిక్కులేదు సస్పెండైపోనారు, ఇక మనమెంతరా?



## దూకుడు పెంచిన టిడిపి

- తెలంగాణ పైనా ప్రత్యేక శ్రద్ధ
- ఎపిలో వైసీపీని చావుదెబ్బ కొట్టిన టిడిపి
- తెలంగాణలోనూ ఊపందుకున్న సభ్యత్వాలు
- అండమాన్‌లోనూ అధికార పీఠంపై తెలుగుపతాక

తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ దూసుకుపోతోంది. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార వైసీపీని చావు దెబ్బకొట్టడం, తెలంగాణ లో తలపెట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం, సభ్యత్వ నమోదుకు భారీ స్పందన లభిస్తుండటం, అండమాన్ నికోబార్ దీవుల్లో నూ నగరపాలక సంస్థ అధికార పీఠంపై టిడిపి పతాక ఎగురటం వంటి పరిణామాలు పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచాయి. టిడిపి శ్రేణుల్లో ఇటీవలి కాలంలో ఎన్నడూ కానరాని ఉత్సాహం వెల్లువెత్తుతోంది.

III లో

# పెనుకొండ యువగళంలో పోటెత్తిన జనప్రభంజనం!

**అడుగడుగునా నీరాజనాలు... రోడ్డువెంట బారుతీరిన జనం**
**గోరంట్లలో యువనేతకు కనీవినీ ఎరుగని రీతిలో ఘనస్వాగతం**
**కిలోమీటరు పొడవున రెడ్ కార్పెట్ పర్చి అపూర్వస్వాగతం**
**సంఘీభావం తెలిపిన అలపాటి, అమర్ నాథ్ రెడ్డి, జయనాగేశ్వరరెడ్డి, గిరిధర్ రెడ్డి**



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గం జనం పోటెత్తారు. 52వ రోజు యువగళం పాదయాత్ర కొండాపురం పంచాయితీ రెడ్డిచెరువుకట్ట వద్ద విడిది కేంద్రం నుంచి సోమవారం ప్రారంభమైంది. పాదయాత్ర ప్రారంభ సమయానికి వేలాదిమంది కార్యకర్తలు, అభిమానులు క్యాంప్ సైట్ వద్దకు చేరుకొని యువనేతతో సెల్ఫీలు దిగేందుకు బారులు తీరారు. సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమం తర్వాత పాదయాత్ర ప్రారంభమయ్యాక జనం



అడుగడుగునా యువనేతకు బ్రహ్మరథం పట్టారు. యువనేతపై అభిమానులు పూలవర్షం కురిపించడంతో రోడ్లన్నీ పసుపుమయంగా మారాయి. యువనేత రాకకోసం వేలసంఖ్యలో జనం రోడ్ల వెంట బారులు తీరారు. యువనేత పాదయాత్ర సందర్భంగా గోరంట్ల పట్టణం జనసంద్రంగా మారింది. ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో రోడ్లపైకి చేరుకొని యువనేత ఆత్మీయస్వాగతం పలికారు. బాణాసంచా మోతలు, డప్పుల చప్పుడు, యువతీయువకుల కేరింతలతో గోరంట్ల పట్టణం హెూరెత్తింది. లోకేష్ ని చూసేందుకు రోడ్ల పైకి భారీగా



చేరుకోవడమేగాక చుట్టూ ఉన్న భవనాల పైకి ఎక్కారు. అందరికీ అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ యువనేత ముందుకు సాగారు. గోరంట్లలోడ యువనేతకు



భారీ స్వాగతం పలికి యాపిల్ తో చేసిన భారీ గజమాలతో సత్కరించారు. కదిరిరోడ్డు, గాంధీ సర్కిల్ వద్ద యువనేతకు రెండు ప్రదేశాల్లో భారీ గజమాలలతో సత్కరించారు. హెచ్.పి. పెట్రోల్ బంక్ నుండి బహిరంగ సభ ప్రాంగణం వరకు సుమారు కిలోమీటరు మేర యువనేతకు రెడ్ కార్పెట్ పరిచి యువనేతకు కనీవినీ ఎరుగని రీతిలో స్వాగతం పలికారు. అశేష జనవాహిని మధ్య బహిరంగ సభలో యువనేత ప్రసంగించారు.



యువనేతను కొండాపురం గ్రామ కార్యకర్తలు, గజమాలతో సత్కరించారు. చలమయ్యవారిపల్లిలో యువనేతకు మహిళలు స్వాగతం పలికి హారతులిచ్చారు. చింతమానుపల్లి వద్ద యువనేతకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. జీనబండ్లపల్లిలో యువనేతకు స్వాగతం పలికిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు హారతులు పట్టి నీరాజనాలు పలికారు. భోజన విరామానంతరం కసిరెడ్డిపల్లి వద్ద స్వాగతం పలికిన గ్రామస్తులు యువనేతను ఘనంగా స్వాగతించారు. తనని కలవడానికి వచ్చిన యువత, మహిళలు, వృద్ధులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. చలమయ్యగారిపల్లిలో వడ్డెర సామాజికవర్గీయులు



యువనేతను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. టిడిపి అధికారంలోకి రాగానే వడ్డెర్లకు అండగా ఉంటామని భరసా ఇచ్చి ముందుకు సాగారు. జీనబండ్లపల్లిలో నాయీబ్రాహ్మణులు యువనేతను కలిసి సమస్యలు విన్నవించారు. సాయంత్రం గుమ్మయ్యగారిపల్లి వద్ద నిర్వహించిన బహిరంగసభలో జనం పోటెత్తారు. పెనుకొండ ఇన్ చార్జి బికె పార్థసారథి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సబిత పాదయాత్ర పొడవునా యువనేతను అనుసరిస్తూ కార్యకర్తలను అదుపుచేశారు.



సభాస్థలం సరిపోక రోడ్లపై నిలబడి జనం ప్రసంగం విన్నారు.

**యువనేతకు సంఘీభావం తెలిపిన ప్రముఖులు**

యువగళం పాదయాత్రలో పలువురు ప్రముఖులు పాల్గొని యువనేతకు సంఘీభావం తెలిపారు. మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, అమర్ నాథ్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి, ఇటీవల పార్టీలో చేరిన నెల్లూరు జిల్లా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు యువనేతకు సంఘీభావంగా కొంతసేపు పాదయాత్రలో పాల్గొన్నారు.











# తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతున్నాయ్!

(మొదటిపేజి తరువాయి)

పెద్ద స్కాం అని వైసిపి ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అన్నారు. ఒక దళిత ఎమ్మెల్యే కి రక్షణ లేదు. సొంత పార్టీ ఎమ్మెల్యే మీద దాడి చేస్తున్నారు అంటే ఎంత ఘోరమైన పరిస్థితి ఉందో అర్థం చేసుకోండి. వైసీపీలో 40 నుంచి 50 మంది ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారు. ఓటు కోసం డబ్బు తీసుకునే దుస్థితి మాకు లేదు మా డబ్బే జగన్ అనేక సార్లు తీసుకున్నారు అని ఎమ్మెల్యే మేకపాటి



చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ప్రశ్నించే వారిని ప్రభుత్వం అణిచివేస్తుంది. ఎమ్మెల్యేలకు కనీస గౌరవం లేదు. జిల్లాలో జరుగుతున్న అవినీతి గురించి మాట్లాడితే నాపై నింద వేసారు అని ఎమ్మెల్యే ఆనం రాం నారాయణ రెడ్డి అన్నారు అని లోకేష్ వివరించారు. జగన్ రాష్ట్రానికి పట్టిన జగనోరా వైరస్. అది కరోనా కంటే ప్రమాదకరమని వైసీపీ ఎమ్మెల్యేలే అంటున్నారని చెప్పారు. జాబ్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా ఉన్న రాష్ట్రాన్ని జగనోరా వైరస్ గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా మార్చేసింది. ఆఖరికి తిరుమల వెంకన్న సన్నిధిలో గంజాయి అమ్ముతున్నారు. వైసిపి నాయకులు వ్యవసాయం మానేసి గంజాయి పొలాల్లో పండిస్తున్నారు. గురజాలలో వైసిపి నాయకుడి పొలంలో గంజాయి పండిస్తుంటే పోలీసులు పట్టుకున్నారు అని లోకేష్ తెలిపారు.

జగనోరా ఆంధ్రప్రదేశ్ ని అప్పులప్రదేశ్ గా మార్చేసాడు. అభివృద్ధి నిల్లు. అప్పులు ఫుల్లు. చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి కియా, టీసీఎల్, హెచ్సిఎల్ లాంటి పెద్ద సంస్థలు వచ్చాయి. జగనోరా హయాంలో బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్ వచ్చాయి అని లోకేష్ చెప్పారు. జగనోరా కుడి చేత్తో 10 రూపాయిలు ఇచ్చి ఎడమ చేత్తో 100 రూపాయిలు కొట్టేస్తాడు. ఆయన దగ్గర రెండు బటన్స్ ఉంటాయి. ఒక బటన్ నొక్కగానే సంక్షేమ కార్యక్రమాల పేరుతో మీ అకౌంట్ లో 10 రూపాయిలు పడతాయి. అదే బల్ల కింద రివర్స్ బటన్ ఉంటుంది అది నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయిలు జగన్ ఖాతాలోకి వెళ్లిపోతాయి. కరెంట్ ఛార్జీలు 7 సార్లు పెంచాడు. ఆర్టీసీ ఛార్జీలు 3సార్లు పెంచాడు. పెట్రోల్, డీజిల్ ధరల్లో ఏపీ నంబర్1. ఇంటి పన్ను రెట్టింపు చేసాడు. చెత్త పన్ను వేసాడు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయి. ఇదే రివర్స్ బటన్. అని లోకేష్ వివరించారు. యువత భవిష్యత్తు తో ఆటలాడుతున్నాడు జగనోరా. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. జగన్ రెడ్డి టెన్త్ ఫెయిల్ అందుకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వెయ్యలేదు అని చెప్పారు.

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు. మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. అందుకే మహిళలు ఎక్కడ చీపుర్లతో కొడతారో అని బయపడి పరదాలు కట్టుకొని తిరుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి అన్నాడన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం.



నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. జగనోరా దెబ్బకి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3. జగనోరా పరిపాలన లో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు కొడితే మాత్రం పురుగులు చస్తాయి అని లోకేష్ ఆరోపించారు. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు.

రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు. మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు అవుతాయని లోకేష్ హెచ్చరించారు. జగనోరా ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడని చెప్పారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల అక్రమ కేసులు బీసీలపై పెట్టాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల రక్షణ కోసం బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం అని లోకేష్ వెల్లడించారు. వైసిపి పాలనలో దళితులకు రక్షణ లేదు. డాక్టర్. సుధాకర్ ని వేధించి చంపేశారు. ఇప్పుడు డాక్టర్. అచ్చెన్న. సిఎం సొంత జిల్లా లోనే దళితులకి రక్షణ లేదు. అచ్చెన్నని చంపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ దళిత యువకుడు సుబ్రమణ్యం ని చంపేస్తే సిఎం సన్మానం చేసే దుస్థితి రాష్ట్రంలో ఉంది.

దళితులకు ఇవ్వాల్సిన 27 సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. జగనోరా పాలనలో మైనార్టీలకు రక్షణ లేదు. అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. చదువుల తల్లి మిస్బాని టిసి ఇచ్చి పంపి ఆత్మహత్య చేసుకునేలా చేశారు. మైనార్టీల కోసం ఏర్పాటు చేస్తామన్న ఇస్లామిక్ బ్యాంక్ హామీని మర్చిపోయారు అని విమర్శించారు. జగనోరా రాయలసీమ బిడ్డ అని ప్రచారం చేసుకున్నాడు. ఆయన రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ అని పేర్కొన్నారు. అప్పర్ తుంగభద్ర కోసం కేంద్రం 5300 కోట్లు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. రిలయన్స్, అమరరాజా, జాకీ వెళ్లిపోవడం వలన రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారన్నారు. హంద్రీనీవా, గాలేరు నగరి ఇలా టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది 11 వేల కోట్లు. జగన్ 4 ఏళ్లలో ఖర్చు చేసింది 2,700 కోట్లు మాత్రమేనని చెప్పారు. ఇక్కడో ఎంపి ఉన్నాడు ప్రత్యేక హోదా అడిగితే ప్యాంటు విప్పి చూపిస్తాడు. ఒక్క సమస్య గురించి కూడా పోరాడలేదని విమర్శించారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా పెనుకొండ నియోజకవర్గం వచ్చిన జగన్మోహన్ రెడ్డి మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా గోరంట్ల మండలానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు దాని ఊసే లేదు. టిడిపి గెలిచిన వెంటనే పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు. పెనుగొండ నియోజకవర్గం లో కురుబ సామాజిక వర్గం ఎక్కువగా ఉంది. ఇక్కడ గొర్రెల పెంపకం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చాలా ఏళ్లుగా ఉంది. రెండున్నర సంవత్సరాల కిందట ఇక్కడ గొర్రెల పెంపకం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం జీవో కూడా విడుదల చేసింది. అయితే అప్పుడు మంత్రిగా ఉన్న శంకర్ నారాయణ దీని గురించి పట్టించుకోలేదు. గొర్రెల పెంపకం శిక్షణ కేంద్రం కోసం మంజూరు చేసామని చెప్పిన రెండు కోట్ల రూపాయలు ఏమయ్యాయో ఎమ్మెల్యే శంకర్ నారాయణ సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. శ్రీకృష్ణదేవరాయలు రెండో రాజధానిగా ఉన్న పెనుకొండ కోట పర్యాటకంగా అభివృద్ధి చేయడం కోసం టిడిపి ప్రభుత్వం కృషి చేసింది. కొండపైకి రోడ్డు మంజూరు చేసి చాలా వరకు పూర్తి చేశాము. తరువాత



అధికారంలోకి వచ్చిన వైసీపీ నాలుగేళ్లుగా రోడ్డు నిర్మాణాన్ని గాలికి వదిలేసింది. ఇప్పుడు ఎన్నికలు సమీపించడంతో హడావిడిగా పనులు మొదలుపెట్టారు అని చెప్పారు. పెనుగొండ కేంద్రంగా మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని స్వయంగా సీఎం జగన్ రెండేళ్ల క్రిందట ప్రకటించారు. రెండేళ్లలో రెండుసార్లు శంకుస్థాపన చేశాడు. ఒక్క ఇటుక కూడా పేర్చలేదు. రాష్ట్రవ్యాప్తంగా 14 మెడికల్ కాలేజీలు పెడతామని నాలుగేళ్లుగా మాటలు చెబుతున్నారు తప్ప పునాదిరాయి వేసింది లేదని విమర్శించారు. టిడిపి హయాంలో మడకశిర బ్రాంచ్ కెనాల్ 90 శాతం పూర్తి చేసి మడకశిరలోని చెరువుకు నీరు అందించాం. అక్కడక్కడ బ్రిడ్జిలు. కల్వర్టులకు సంబంధించిన పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయి. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మడకశిర బ్రాంచ్ కెనాల్ ను గాలికి వదిలేసింది. ఇక్కడి ఎమ్మెల్యేలు కూడా పట్టించుకోలేదు. తాము అధికారంలోకి వస్తే కాలువను పూర్తి చేసి మడకశిరలోని 100 చెరువులకు నీరు ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చిన జగన్..ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. బ్రాంచ్ కెనాల్ నిర్మాణం పూర్తి చేయకుండా, ఇప్పుడు బైపాస్ కెనాల్ నిర్మిస్తామని కొత్త మాట చెబుతున్నాడు. ఉన్నదాన్ని పూర్తి చేయలేని వాడు కొత్త కాలువ నిర్మిస్తానని చెప్తూ ప్రజల్ని మోసం చేస్తున్నాడు. బైపాస్ కెనాల్ నిర్మాణంపై ప్రకటన చేసి రెండేళ్లు అవుతోంది. ఇప్పటికీ ఒక్క గంప మట్టి అయినా తీశారా అని ప్రశ్నించారు.

పెనుకొండ లో ఒక అవినీతి అనకొండ ఉంది. పెనుకొండ అవినీతి అనకొండ పేరు శంకర్ నారాయణ. సొంత పార్టీ నేతలు, కార్యకర్తలే మాకొద్దీ అవినీతి అనకొండ అంటూ ధర్నాలు చేస్తున్నారు అంటే ఆయన దోపిడీ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. పాపాల పెద్దిరెడ్డి నియోజకవర్గం సమీక్ష కోసం వచ్చినప్పుడు ఏకంగా వైసిపి నాయకులు, కార్యకర్తలే అవినీతి అనకొండ మాకు వద్దు అని చెప్పులు విసిరారు అంటే ఎంత దారుణమైన పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు అని చెప్పారు. ఆయన నాన్ లోకల్ ఎమ్మెల్యే. అవినీతి తప్ప ఇక్కడ ప్రజల సమస్యలు పట్ల ఆయనకు అవగాహన లేదన్నారు. మూడేళ్లపాటు రోడ్లు భవనాల శాఖ మంత్రిగా పనిచేశారు. అయితే మంత్రిగా పనిచేసిన మూడేళ్లలో రాష్ట్రంలో ఒక రోడ్డు కూడా వేయలేదు. సొంత నియోజకవర్గంలో గుంతలు పడినా రోడ్లను రిపేర్ కూడా చేయని మంత్రిగా పేరు గడించాడు. రాష్ట్ర చరిత్రలో ఒక రోడ్డు కూడా వేయకుండా మూడేళ్లపాటు రోడ్ల మంత్రిగా పనిచేసిన మంత్రిగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ఇవ్వాలి. భవనాల మంత్రిగా మూడేళ్లు పనిచేసిన ఒక బిల్డింగ్ కూడా కట్టలేదు. తాను సంపాదించిన అవినీతి సొమ్ముతో ఇంద్ర భవనం లాంటి ఇల్లు కట్టుకున్నాడు. పెనుకొండలో డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అవినీతి అనకొండ ఇంద్ర భవనానికి మాత్రం డ్రైనేజ్ ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కియా అనుబంధం పరిశ్రమల కోసం ధర్నా అంటూ హై డ్రామా ప్లే చేశాడు. తనకు తానే హౌస్ అరెస్ట్ అయి

IIIలో

చైతన్యరథం

# తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతున్నాయ్!

(II తరువాయి)

ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నట్లు కటింగ్ ఇచ్చాడు. అధికారంలోకి వచ్చిన తర్వాత వీళ్లకు కమిషన్లు ఇచ్చుకోలేక కొన్ని వందల అనుబంధ సంస్థలు తమిళనాడుకు వెళ్ళిపోయాయి. టిడిపి అధికారంలోకి వచ్చి ఉంటే ఆ అనుబంధ సంస్థలు మొత్తం పరిశ్రమలు ఏర్పాటు చేసి కొన్ని లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చి ఉండేవి అని లోకేష్ చెప్పారు. ఎమ్మెల్యే శంకర్ నారాయణ నియోజకవర్గంలోని ఒక్కొక్క మండలానికి ఒక తమ్ముడిని ఇన్చార్జిగా నిర్మించి సామంత రాజులను చేశాడు. వాళ్లు నిత్యం భూదందాలు, కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇప్పటివరకు వందల ఎకరాలను కాజేశారు అని ఆరోపించారు. శంకర్ నారాయణ ఆయన తమ్ముళ్ల అవినీతిపై వైసిపి నేతలే ప్రశ్నిస్తున్నారు. అధిష్టానానికి లేఖలు రాస్తున్నారు. ప్రశ్నించిన వైసిపి నాయకుల్ని పోలీస్ స్టేషన్లో పెట్టి కొట్టిస్తున్నాడు. పేదలకి ఇళ్ళ స్థలాలు, పక్కా ఇళ్ళ నిర్మాణం పేరుతో రూ.250 కోట్లు కొట్టేస్తున్నారు శంకర్ నారాయణ అండ్ బ్రదర్స్ అని ఆరోపించారు.

టిడిపి ప్రభుత్వం కియా పరిశ్రమను ఏర్పాటు చేసినప్పుడు జగన్ మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. రైతుల నుంచి తీసుకున్న భూములను వెనక్కు ఇప్పిస్తామని రెచ్చగొట్టాడు. ఇప్పుడు అదే కియా పరిశ్రమలో ఎమ్మెల్యే శంకర్నారాయణ, తమ్ముళ్లు కాంట్రాక్ట్ పనులు చేసుకుంటున్నారు. కీయాలో క్యాంటీన్ దగ్గర నుంచి స్క్రాప్ కాంట్రాక్టు అన్ని బెదిరించి మరీ లాక్కున్నారు. కియా కార్మికుల శ్రమని కూడా దోచుకుంటున్నారు శంకరనారాయణ. ఎమ్మెల్యే శంకర్నారాయణ బినామీ ఏజెన్సీల ద్వారా కియా పరిశ్రమకు లేబర్ ను అందిస్తున్నారు. అయితే కియా కంపెనీ వాళ్లు ఒక్కో లేబర్ కు రోజుకు 800 ఇస్తుండగా ఈయన మాత్రం 400 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నాడు. అంటే ఒక్కో కార్మికుడి నుంచి నెలకు 12 వేల రూపాయలు దోచుకుంటున్నాడు. టిడిపి ప్రభుత్వం కియా పరిశ్రమ తీసుకొచ్చి కొన్ని వేల మందికి ఉపాధి అవకాశం కల్పిస్తే ఆ ఉద్యోగుల నుంచి వైకాపా నాయకులు దోచుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎక్కడ ఏ లేఅవుట్ వేసినా వారినుంచి ఎమ్మెల్యే శంకర్నారాయణ ఎకరాకు 5 లక్షల నుంచి 10 లక్షలు వసూలు చేస్తున్నాడు. తమ్ముళ్లను ముందు పెట్టి దందా భూదందా చేస్తున్నారు. రొద్దంలో నకిలీ పత్రాలు సృష్టించి ఓ అమాయక కుటుంబానికి చెందిన భూమిని కాజేశారు. ఏదైనా పని చేసి పెట్టాలని తన వద్దకు వచ్చిన సొంత పార్టీ నేతల నుంచి కూడా డబ్బులు వసూలు చేస్తున్నాడంటే ఆయన అవినీతి అర్థం చేసుకోవచ్చు. గోరంట్ల మండలంలోని ఓ వైసిపి సర్పంచ్ ఐదు ఎకరాల్లో లేఅవుట్ వేస్తే ఆయన దగ్గర నుంచి కూడా నిర్దాక్షిణంగా ఎకరాకు 10 లక్షలు వసూలు చేశాడు.

అంతేకాకుండా నియోజకవర్గంలో ఏ ఉద్యోగి బదిలీ కావాలన్నా ఎమ్మెల్యేకు ముడుపులు చెల్లించుకోవాల్సిందే. దొంగ వే బిల్లులు సృష్టించి కర్ణాటక నుంచి ప్రతి రోజు డీజిల్ తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నాడు. కర్ణాటక డిజిల్ విక్రయిస్తూ రోజుకు లక్షల్లో సంపాదిస్తున్నాడు. పెన్నా నది నుంచి రోజుకు 100 ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా తరలిస్తున్నాడు. ఇక్కడి నుంచి ఇసుకను బెంగళూరుకు తరలించి రోజుకు ఐదు నుంచి పది లక్షలు జేబులో వేసుకుంటున్నాడు అని ఆరోపించారు.

కియా అనుబంధ సంస్థలు అన్ని తిరిగి రాష్ట్రానికి తీసుకొస్తాం. లేపాక్షి భూములు వెనక్కి తీసుకోని పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తాం. హంద్రీనీవా పూర్తి చేసి నియోజకవర్గంలో సాగు, త్రాగు నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటా అని లోకేష్ హామీ ఇచ్చారు. పెనుకొండ ను అభివృద్ధి చేసింది టిడిపి. ఇక్కడ వేసిన రోడ్లు, త్రాగునీరు ప్రాజెక్టులు అన్ని మా హయాంలో చేసినవే. వైసిపి వచ్చాకా దోచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. పెనుకొండ మళ్ళీ అభివృద్ధి బాట పట్టాలి అంటే టిడిపి ని గెలిపించండి అని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లా మా కుటుంబాన్ని ఆదరించింది. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో కంటే రెట్టింపు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

# దూకుడు పెంచిన టిడిపి

(మొదటిపేజి తరువాయి)

పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు పార్టీ కోసం పడుతున్న శ్రమ ఫలిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. అయితే ఈ విజయోత్సాహం తాత్కాలికం కాకుండా శాశ్వతం చేసే దిశగా చంద్రబాబు పావులు కదుపుతున్నారు. రానున్న ఎన్నికల వరకు పార్టీ శ్రేణుల్లో ఇదే విధమైన ఉత్సాహం, పోరాట పటిమ కొనసాగేలా చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పార్టీ వ్యవహారాల్లో క్షణం తీరిక లేకుండా గడుపుతున్న చంద్రబాబు తెలంగాణ విషయంలోనూ అదే విధమైన శ్రద్ధ కనబరుస్తున్నారు. తెలంగాణ లో దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ పసుపు పతాక రెపరెపలు కానవస్తున్నాయి. సభ్యత్వ నమోదు సైతం ఆశించిన దానికంటే అద్భుతంగా జరుగుతున్నట్టు తెలంగాణ టిడిపి నాయకులు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలోనే ఈనెల 29 వ తేదీన జరుగనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని హైదరాబాద్ లో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ గడ్డ పై టిడిపి నిర్వహించే అతిపెద్ద కార్యక్రమం ఇదే కావటం విశేషం. ఈ సభకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ దేశాలు, రాష్ట్రాలలో వున్న పార్టీ ముఖ్యులు, ప్రతినిధులు దాదాపు 15 వేలమంది హాజరు కాగలరని అంచనా వేస్తున్నారు. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అనువుగా 11 కమిటీలను నియమించి, నాయకులకు బాధ్యతలు అప్పగించారు. ఆవిర్భావ సభ ఏర్పాట్ల గూర్చి చంద్రబాబు స్వయంగా సమీక్షిస్తున్నారు. ఆవిర్భావ సభ అనంతరం మే నెలలో పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నభూతో నభవిష్యత్ అనే రీతిలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అందుకోసం గత ఏడాది మే 28న శ్రీకారం చుట్టారు. ఏడాదిగా కొనసాగుతున్న ఉత్సవాలు ఈ సంవత్సరం మే 28 న ముగియనున్నాయి. ఈ కార్యక్రమాలతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపయింది. ఈ ఏడాది తెలంగాణ లో, వచ్చే ఏడాది ఎపిలో ఎన్నికలు జరుగనున్నాయి. ఎపిలో ఒకవేళ ముందస్తు ఎన్నికలు జరిగినప్పటికీ సన్నద్ధంగా వుండేలా టిడిపి శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలోనూ టిడిపి దూకుడుగా వుండటం సామాన్య ప్రజానీకం లో సైతం చర్చనీయాంశం గా మారింది.

# వడ్డెర్లకు సబ్సిడీపై స్వయంఉపాధి రుణాలు అందజేస్తాం

నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే వడ్డెర కులస్తులకు పెద్ద ఎత్తున సబ్సిడీ రుణాలు అందజేసి సొంతకాళ్లపై నిలబడేలా చేస్తాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. ఉపాధి హామీ క్రింద వడ్డెర్లకు పనులు కేటాయిస్తామన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం పెనుకొండ నియోజకవర్గం చలమయ్యగారిపల్లిలో వడ్డెర సామాజిక వర్గీయులు లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. దశాబ్దాలుగా స్థానికంగా నివాసముంటున్న తమకు ఉపాధి హామీ పథకం అమలుచేయటం లేదని, పక్కా ఇల్లు, ప్రభుత్వ పథకాలు అండటంలేదని, సబ్సిడీపై రుణాలు మంజూరు కావటం లేదని, క్వారీలు కేటాయించాలని వారంతా లోకేష్ ను కోరారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ టిడిపి అధికారంలోకిర్ ఆగానే ఇల్లు లేని వడ్డెర్లకు పక్కా గృహాలు నిర్మిస్తామని చెప్పారు. గతంలో వడ్డెర్లకు కేటాయించి అన్యాక్రాంతమైన క్వారీలను తిరిగి వారికి అప్పగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో వడ్డెర్లతో పాటు అన్నిరకాల వెనుకబడిన కులాలకు జగన్మోహనరెడ్డి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.



# అన్నీ గెలిచి 'చంద్రన్న'కు కానుకగా ఇస్తాం

(మొదటిపేజి తరువాయి)

వున్న రాజకీయ విభేదాలను పక్కన బెట్టి రాయపాటికి సైతం స్నేహ హస్తం అందించారు. తన ఇంటిలో జరిగిన నియోజకవర్గ టిడిపి ఇంచార్జీలు, జిల్లాకు చెందిన రాష్ట్ర నాయకులు, సన్నిహిత మిత్రులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి కన్నా స్వయంగా రాయపాటిని ఆహ్వానించారు. ఆరోగ్యం సహకరించ నందున తాను హాజరు కాలేక పోతున్నాను అని రాయపాటి సాంబశివరావు కన్నా కు ఫోన్ లో తెలిపారు. అయితే ఆయన సోదరుడు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కన్నా ఇంటికి వెళ్లారు. రాయపాటికి కన్నా ఆత్మీయ స్వాగతం పలికారు. కొన్ని దశాబ్దాల తర్వాత వారిరువురి కలయిక పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని



ఇచ్చింది. టిడిపి లో సీనియర్ నాయకులు సైతం ఏమాత్రం భేషజాలకు పోకుండా కన్నా పిలుపుకు స్పందించి ఆయన ఇంటికి సమావేశానికి వెళ్ళటం మంచి పరిణామంగా భావించవచ్చు. అంతమంది సీనియర్ నాయకులు ఒకే చోట సమావేశమై ఏవిధమైన అరమరికలు లేకుండా పార్టీ విజయం గురించి చర్చించుకోవడం, ఆ దిశగా కన్నా లక్ష్మీనారాయణ చొరవ తీసుకోవటం రానున్న ఎన్నికలకు పార్టీ ఏ స్థాయిలో సమాయత్తం అవుతుందనే విషయమై క్షేత్ర స్థాయికి బలమైన సంకేతం పంపినట్టయింది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్ర కు ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతున్నదని సమావేశంలో నాయకులందరూ చర్చించారు. ఒకవైపు చంద్రబాబు, మరోవైపు లోకేష్ లు పార్టీ కోసం అహరహం శ్రమిస్తున్నారని, వారికి అందరూ బాసటగా నిలవాలని సమావేశంలో నిర్ణయించారు. కన్నాతో పాటు పార్టీలో చేరిన సీనియర్ నాయకులు తాళ్ళ వెంకటేష్ యాదవ్, అడపా నాగేంద్రం వంటి వారు సైతం, ఒక సాధారణ కార్యకర్తల తరహాలోనే టిడిపి నాయకులతో మమేకం అయ్యారు. టిడిపి నాయకులతో పాటు తనకు సన్నిహితులైన నగర ప్రముఖులను సైతం తన ఇంట జరిగిన ఆత్మీయ సమావేశానికి ఆహ్వానించారు. మొత్తం మీద కన్నా ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశం టిడిపి శ్రేణులకు మంచి సందేశంతో పాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొందింప చేసింది. ఈ పరిణామం రాజకీయాలతో సంబంధం లేని తటస్థ వర్గాలలో సైతం టిడిపి పట్ల సానుకూల చర్చకు దారితీసింది.



ప్రత్యేకం

చైతన్యరథం

# పుట్టపర్తి నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసిన పాదయాత్ర



(IV తరువాయి)

**టిడిపి అధికారంలోకి వచ్చాక రజకులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్**

**బిసిల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుచేస్తాం**

**అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం**

**బీసీ సంక్షేమానికి నిధులిప్పించమంటే ..విప్పి చూపించిన ఎంపీ మాధవ్**

**- పగడాలవారిపల్లిలో బిసి ప్రతినిధులతో ముఖాముఖిలో నారా లోకేష్**

వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే రజకులు వృత్తిపనిచేసుకునేందుకు ఉచితంగా వాషింగ్ మెషీన్లు అందజేసి, ప్రతినెలా 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం పగడాలవారిపల్లిలో బీసీ సామాజికవర్గీయులతో యువనేత సమావేశమయ్యారు. మాజీ మేయర్, చేనేతల ముద్దుబిడ్డ, ఉన్నత విద్యావంతురాలు పంచుమర్తి అనూరాధ ఎమ్మెల్సీగా గెలిచి బీసీల పుట్టిల్లు తెలుగుదేశమని నిరూపించారని కొనియాడారు. శాసనమండలి సభ్యురాలిగా గెలుపొంది సంచలనం సృష్టించిన పంచుమర్తి అనురాధని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చాక బీసీలకు రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం. మద్యం దుకాణాల్లో కల్లుగీత కార్మికులకు రిజర్వేషన్లు ఇస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నాం. ప్రమాదంలో చనిపోయిన ఆవులు, గొర్రెలకు ఇన్సూరెన్స్ విధానం మళ్లీ తీసుకొస్తాం. రాష్ట్రంలో తెలంగాణా తరహాలో నీరా కేఫ్ లు ఏర్పాటుచేస్తాం. బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలని టిడిపి ఆనాడే తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. జగన్ మాత్రం కేవలం 4 జిల్లాల వాళ్లను మాత్రమే ఎస్టీల్లో చేర్చాలని తీర్మానం చేశారు. సీఎం అయిన నాలుగేళ్ల తర్వాత జగన్ కు వాల్మీకీ, బోయలు గుర్తొచ్చారు. వడ్డెర్లకు ఎక్స్ ప్లోజివ్ లైసెన్సులపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. జిఓ నెం.217తో ముఖ్యమంత్రి జగన్ మత్స్యకారుల పొట్టగొట్టాలని చూస్తున్నారు. చేపచెరువులను మత్స్యకారులకే కేటాయిస్తాం. మత్స్యకారులకు గతంలోఇచ్చిన సంక్షేమ పథకాలు మళ్లీ తీసుకొస్తాం. అధికారంలోకి రాగానే చంద్రన్న బీమా రూ.10 లక్షలకు పెంచుతాం. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తాం.

**బ్యాక్ బోన్ అంటూనే బిసిల వెన్నెముక విరిచిన జగన్**

బీసీలే వైసీపీకి బ్యాక్ బోన్ క్లాస్ అంటూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన మోసపు మోహన్ రెడ్డి వెనకబడిన తరగతుల వెన్ను విరిచేశారు. బీసీల సంక్షేమానికి నిధులు సాధిస్తాడని గోరంట్ల మాధవ్‌ని గెలిపించి పార్లమెంటుకి పంపితే ఆయన విప్పి చూపిస్తున్నారు. బీసీలకు మోసపు మోహన్ అన్యాయం చేస్తున్నాడు. ఎమ్మెల్యే దోపిడికుంట శ్రీధర్ రెడ్డి వైసీపీకి ఓటేసిన పాపానికి బీసీలను తొక్కేస్తున్నాడు. బీసీలపై ఎవరు దాడి చేసినా జైలుకు పోతారు. హార్టీ కల్చర్ కింద కల్లుచెట్లు సాగును కూడా చేర్చే ప్రయత్నం చేస్తాం. చంద్రబాబు సీఎం అయ్యాకే వడ్డెర్లకు ఫెడరేషన్ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ వడ్డెర్లకు క్వారీలు ఇస్తే వాటిని పాపాల పెద్దిరెడ్డి లాక్కున్నారు. బీసీ సబ్ ప్లాన్ ను ఏర్పాటు చేసింది టీడీపీనే. 26వేల మంది బీసీలపై ఈ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టింది. కల్లుగీత కార్మికులకు టీడీపీ హయాంలో పనిముట్లు, టీవీఎస్ వాహనాలను ఇచ్చాం. వైసీపీకి వ్యతిరేకంగా మాట్లాడిన బీసీలకు ఈ ప్రభుత్వం కేస్ట్ సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు. వైసీపీ నేతలు లాక్కున్న గొర్రెలు మేపుకునే భూములు టీడీపీ వచ్చాక స్వాధీనం చేసుకొని కురబలకు అప్పగిస్తాం.

**బిసిల ముఖాముఖిలో సమావేశంలో వ్యక్తమైన సమస్యలు**

వడ్డెర్ల చేతిలో ఉన్న మైన్ల ను వైసిపి నాయకులు లాక్కున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మైన్లు కేటాయించడం తో పాటు ఎక్స్ ప్లోజివ్ లైసెన్సులు వడ్డెర్లకు ఇవ్వాలి. వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలి. వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గౌడ కార్పొరేషన్ ని పునరుద్ధరించాలి. కల్లుగీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. బీసీ పిల్లలు చదువుల్లో అన్యాయానికి గురవుతున్నారు. యాదవులు గొర్రెలు కొనుగోలు చేసేందుకు జగన్ సర్కారు రుణాలు ఇవ్వడంలేదు. నీరా కేఫ్ ఏపీలోనూ ఏర్పాటుచేయాలని కోరారు.

**యువతకు ఉద్యోగాలతోపాటు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం!**

**చట్టసభల్లో యువతకు 40శాతం సీట్ల హామీకి కట్టుబడి ఉన్నాం!**

**రాయలసీమలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటుచేస్తాం**

**పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని మళ్లీ తీసుకొస్తాం!**

**యువతీ యువకులతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్**

నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రభుత్వం, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల్లో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. యువతకు ఉద్యోగాలివ్వడమే కాకుండా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం పగడాలవారిపల్లిలో యువతతో నారా లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పక్క రాష్ట్రాల పేపర్ తెరిస్తే పెట్టుబడులు కనిపిస్తున్నాయి. ఏపీ పేపర్ తెరిస్తే కేసులు, కబ్జాలు, ఆక్రమణలు, దందాలు మాత్రమే కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఏపీకి వచ్చిన పరిశ్రమలు, కంపెనీలు, వాటి అనుబంధ సంస్థలను జగన్ రెడ్డి ప్రభుత్వం పక్క రాష్ట్రాలకు తరిమేసింది. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నోరెత్తితే జగన్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ప్రజలను వేధిస్తోంది. ముఖ్యంగా యువత సోషల్ మీడియాలో స్పందించినా సీఐడీ కేసులతో వేధిస్తోంది. యువతకు జరుగుతున్న అన్యాయంపై పోరాడేందుకు,





వారిని చైతన్యపరిచేందుకే యువగళం ప్రారంభించాను. అనంతపురంజిల్లాకు కియా పరిశ్రమను తీసుకొచ్చాం. దీనివల్ల అనంతపురం జిల్లా తలసరి ఆదాయం సుమారు రూ.25వేలు పెరిగింది. కడపకు ఉక్కు, ఎలక్ట్రానిక్ కంపెనీలు తెచ్చాం. కర్నూలుకు సిమెంట్, సోలార్ కంపెనీలు పెట్టి వాటిని ప్రోత్సహించాం. శ్రీకాళహస్తిలో టీసీఎల్ కంపెనీని పెట్టాం. అక్కడ నెలకు రూ.4లక్షల జీతంతో యువత ఉద్యోగాలు చేస్తున్నారు. చట్టసభల్లో 40శాతం యువతకు అవకాశాలు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. టాలెంట్ ఉన్న యువతకు, పార్టీకోసం కష్టపడేవారికి పదవుల్లో ప్రాధాన్యం ఇస్తారు.

**జగన్ పాలనలో కరువైన రక్షణ**

జగన్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. నిండు సభలో నా తల్లిని అవమానించారు. రాష్ట్రంలోని మహిళలను కించపర్చేలా మహిళా మంత్రి రోజా అనుచిత వ్యాఖ్యలు చేసింది. చంద్రబాబు పాలనలో మహిళలపై దాడులు చేయాలంటే నేరస్తులు వణికిపోయేవారు. ఒకసారి అత్యాచారం చేసిన వ్యక్తి పోలీసులు తనను ఏం చేస్తారోననే భయంతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ గెలిచిన తర్వాత కూడా అసభ్యకర పోస్టులు పెట్టారు. వంగలపూడి అనితపై కూడా సోషల్ మీడియాలో వైసీపీ కార్యకర్తలు చెత్త పోస్టులు పెట్టారు. వారిని జగన్ రెడ్డి వెనకుండి ప్రోత్సహిస్తున్నారు. VIతో







# పుట్టపర్తి నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసిన పాదయాత్ర



(V తరువాయి)

నరసరావుపేటలో అనూష ను ఓ దుర్మార్గుడు హత్య చేస్తే, నిందితుడికి వారం రోజుల్లో బెయిల్ వచ్చింది. కారణం దిశ చట్టం కింద కేసు పెట్టడం. వాస్తవంగా రాష్ట్రంలో దిశ చట్టం అమల్లో లేదు. కేవలం ప్రజలను మభ్యపెట్టడానికే దిశచట్టం పై ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. చంద్రబాబు సీఎం అవుతారు. మహిళల రక్షణ కల్పిస్తారు.

**పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాన్ని తెస్తాం!**

చంద్రబాబు పాలనలో పీజీ విద్యార్థులకు ప్రత్యేక జీఓ ద్వారా ఫీజు రీయింబర్స్ మెంట్ ను అందించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దాన్ని రద్దు చేసింది. జగన్ తెచ్చిన విద్యాదీవెన, వసతిదీవెన పథకాలను తొలగించి తిరిగి పాత ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని తెచ్చి పీజీకి కొనసాగిస్తాం. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజుల భారం ఉండేది కాదు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో మోసకారి పథకాలు ఇస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజుల భారంతో నలిగిపోతున్నారు. చదువు పూర్తి అయినా ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తెచ్చుకోలేని పరిస్థితి నెలకొంది. విద్యాసంస్థల్లో పెండింగ్ లో ఉన్న మార్కుల లిస్టులను వన్ టైం సెటిల్ మెంట్ తో సర్టిఫికెట్లు ఇప్పిస్తాం.

**ఇంగ్లీషు మీడియంను బలవంతంగా రుద్దం!**

విద్యార్థులపై ఇంగ్లీషు మీడియాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం బలవంతంగా రుద్దుతోంది. విద్యార్థులకు తెలుగు మీడియం ఆప్షన్ ఉండాలని నేను భావిస్తున్నాను. నేను ఇంగ్లీషు మీడియంలో చదువుకుని తెలుగులో మాట్లాడాలంటే చాలా ఇబ్బందిపడ్డాను. అందుకే నా కొడుకు దేవాన్ష్ కి చిన్నప్పటి నుండే తెలుగుభాషలో శిక్షణ ఇప్పిస్తున్నాను. ఏపీలో విద్యారంగంలో పెనుమార్పు తెచ్చేందుకు చంద్రబాబు గతంలో అనేక నిర్ణయాలు చేశారు. జగన్ రెడ్డి పాలనలో నిరక్షరాస్యత శాతం పెరిగింది. అక్షరాస్యతను పెంచడానికి మేం అధికారంలోకి వచ్చాక చర్యలు తీసుకుంటాం.

**రాయలసీమలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం!**

చంద్రబాబు క్రీడారంగాన్ని ప్రోత్సహించారు. ఉమ్మడి ఏపీలో పుల్లెల గోపీచంద్ తో అకాడమీ పెట్టించి అనేక మందికి క్రీడా వేదికను ఏర్పాటు చేశారు. అటువంటి అకాడమీ ద్వారానే మన దేశానికి మెడల్స్ వచ్చాయి. ఈ ఘనత చంద్రబాబుది. గతంలో మనం ఏవిధంగా చేశామో, మళ్లీ అధికారంలోకి వచ్చాక క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తాం. రాయలసీమలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటుచేస్తాం. గ్రామస్థాయి నుండి క్రీడలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం. నేను గతంలో మంత్రిగా ఉన్నప్పుడు క్రీడా స్థలాలను అభివృద్ధి చేశాం. కబడ్డీ, వాలీబాల్, ఇతర ఆటలను మేం పెద్దఎత్తున ప్రోత్సహించాం. ఏపీ నుండి స్పోర్ట్స్ కోటాలో భారతదేశానికి గోల్డ్ మెడల్ తెచ్చిన వారిని గ్రూపు-1 ర్యాంకు ఉద్యోగాలు కల్పించిన చరిత్ర చంద్రబాబుది.

**సిలబస్‌లో మార్పులు తెస్తాం!**

టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే కేజీ టు పీజీ వరకు విద్యావ్యవస్థను ప్రక్షాళన చేస్తాం. ఉపాధి అవకాశాలు లభించేలా సిలబస్ లో మార్పులు తెస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించి అడ్మిషన్లను పెంచుతాం. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను రెండింటికీ ఊతమివ్వాల్సి ఉంది. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చాక మొట్టమొదటగా విద్యావ్యవస్థను అభివృద్ధి చేస్తాం.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే బాధ్యత మేం



తీసుకుంటాం. టీడీపీ పాలనలో విదేశాలకు వెళ్లిన వాళ్లకు వైసీపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ విధానాన్ని అమలు చేయకుండా ఇబ్బందులకు గురిచేసింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక విదేశీవిద్యను పునరుద్ధరిస్తాం. చదువుకున్నవాళ్లంతా తమ స్వార్థం చూసుకోకుండా, భావితరాల అవసరాలు తెలుసుకుని సమాజానికి సేవ చేయాలి. టీడీపీ అధికారంలోకి వచ్చాక నిర్ణీత కటాఫ్ తేదీని ప్రకటించి పక్కరాష్ట్రాల్లో అడ్మిషన్లు వచ్చిన వారికి ఫీజు రీయింబర్స్ మెంట్ అందిస్తాం.

**యువత గంజాయికి దూరంగా ఉండాలి**

భారతదేశంలో ఏపీ గంజాయికి కేంద్రంగా జగన్ రెడ్డి మార్చేశారు. యువతకు కూడా వైసీపీ నాయకులు తమ లాభాల కోసం గంజాయిని అలవాటు చేస్తున్నారు. దయచేసి యువతను కోరుతున్నా, డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండండి. గంజాయికి వ్యతిరేకంగా యువత కూడా పెద్దఎత్తున పోరాడాలి. గంజాయి, డ్రగ్స్ ను ఏపీ నుండి తరిమికొట్టాలి. బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ రాష్ట్రాల వైపు మనం చూడడం కాదు..ఆ రాష్ట్రాలు మన ఏపీ వైపు చూసేలా చేస్తాం. రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు తెచ్చి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషిచేస్తాం. ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగమనేది లేకుండా చేస్తాం.

**యువతతో సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలు:**

**గాయత్రి, డిప్లమో 2వ సంవత్సరం:** చదువుకున్న వాళ్లు నిరుద్యోగులుగా మిగిలిపోయారు. అధికారంలోకి వచ్చాక ఉద్యోగావకాశాలు కల్పించి ఆదుకోండి.

సాయి కార్తిక్, బీటెక్ 3వ సంవత్సరం: డిగ్రీ పూర్తయ్యాక పీజీ చదివే స్థోమత లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మేం చదువుకునే ఫీజ్ రీఎంబర్స్ మెంట్ తో అవకాశం కల్పించండి.

**అశ్రిత, డిప్లమో మొదటి సంవత్సరం:** ఆడపిల్లలు బయటకు వెళ్లాలంటే భయంగా ఉంది. ఇంట్లో తల్లిదండ్రులు మమ్మల్ని బయటకు పంపాలంటే వణికిపోతున్నారు. దిశ చట్టం ఉందని ప్రభుత్వం చెబుతోంది. కానీ యాప్ ఒక్కటే అమలవుతోంది. మీరు అధికారంలోకి వచ్చాక మా రక్షణ కోసం కఠిన చట్టాలు తీసుకురండి.

**రవి,బీటెక్:** యువత అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. గత పాలనలో కళారంగాన్ని ప్రోత్సహించారు. ప్రస్తుత కాలంలో అకాడమీలు అలంకారప్రాయంగా ఉన్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక కళాకారుల్ని, కవుల్ని, కళారంగంలో ముందుకు వెళ్లాలనుకునేవారిని ప్రోత్సహించండి.

**శ్వేతారెడ్డి:** రాష్ట్రంలో ఇప్పటికీ 67శాతమే అక్షరాస్యత శాతం ఉంది. దీన్ని పెంచడానికి మీరు చర్యలు తీసుకోండి. చట్టసభల్లో యువతకు ప్రాధాన్యత



కల్పించండి.

**సంతోష్ రెడ్డి, బీటెక్ 3వ సంవత్సరం:** యువతకు ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా ఏర్పాటుచేయండి. క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇవ్వండి.

**అనురాధ:** విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీరు ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేసి ఆదుకోండి.

**రాజేష్:** ఉత్తుత్తి పథకాలతో విద్యార్థులను పార్టీలు మోసం చేస్తున్నాయి. కానీ ఈ వ్యవస్థ సమూలంగా నిర్మూలనకు చర్యలు తీసుకోండి.

**షేక్ షాహిని:** నేను విదేశాల్లో చదువుకోవాలనుకుంటున్నాను. కానీ మా తల్లిదండ్రులకు ఆ స్థోమత లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు ఆ అవకాశాన్ని కల్పించండి. నాలా చాలా మందికి ఈ కోరిక ఉంది.

**బాలచంద్రిక:** నేను తెలంగాణ, ఏపీ ఎంసెట్ రాశాను. తెలంగాణలో సీటు వచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్ రాదని చెప్పారు. దీంతో తప్పని పరిస్థితుల్లో ఏపీలోనే చదవాల్సి వస్తోంది. మీరు అధికారంలోకి వచ్చాక మాలాంటి వాళ్లకు రీఎంబర్స్ మెంట్ అవకాశం కల్పించండి.

**భారతి, ఎంబీఏ రెండో సంవత్సరం:** ఉన్నతవిద్య చదవాలంటే చాలా మందికి ఆర్థిక భారంతో కూడుకున్న అంశం అయ్యింది. మీరు అధికారంలోకి వచ్చాక మాలాంటి వాళ్లను ఆదుకోండి.

**జయసింహ:** యువత వ్యవసాయం చేయాలనుకుంటున్నారు. కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రోత్సాహం అందడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక యువతను వ్యవసాయ రంగంలో ప్రోత్సహించండి.

**యువనేతను కలిసిన ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు**

పుట్టపర్తి నియోకవర్గం రామయ్యపేట విడిది కేంద్రంలో ప్రైవేటు విద్యాసంస్థల మేనేజ్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత నారా లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఉన్నత విద్యలో మాతృభాషలో చదువుకునే వీలు లేకుండా కేవలం ఇంగ్లీష్ మీడియంలో మాత్రమే చదువుకోవాలి అని విద్యార్థులను మానసికంగా వత్తిడి తెస్తున్నారు. ఆన్లైన్ అడ్మిషన్ విధానం ద్వారా పక్క రాష్ట్రాలకు, పట్టణాలకు విద్యార్థులు వెళుతున్నారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యాసంస్థలు మూతపడుతుండడంతో అక్కడి విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష అయిపోతోంది. డిగ్రీ కళాశాలల కోర్సు ఫీజులను హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రెగ్యులేషన్ మానిటరింగ్ కమిటీ అడ్డగోలుగా పెంచేసింది. ఫీజు రీయింబర్స్ మెంట్ ను ప్రభుత్వం ఎత్తేయడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేకపోతున్నారు. విద్యార్థులు తాము వాడుకున్న ఫీజులు కళాశాలలో కట్టలేక డిగ్రీ చదువులను మధ్యలోనే ఆపేస్తున్న పరిస్థితి. ఇలా ప్రతి సంవత్సరము దాదాపుగా 2,50,000 మంది పైచిలుకు విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. ప్రస్తుతం

VIIలో







# పుట్టపర్తి నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసిన పాదయాత్ర

(VI తరువాయి)

ఉన్న గ్రేడింగ్ విధానానికి స్వస్తి పలికి పాత పద్ధతినే అమలు పరచి అన్ని కళాశాలలకు కామన్ ఫీజులను నిర్ణయించి. పాత పద్ధతి లోనే ఫీజు నిర్ణయించే అధికారం యూనివర్సిటీలకు ఇవ్వాలని మనవి చేస్తున్నాం.

**యువనేత నారా లోకేష్ స్పందిస్తూ...**

జగన్ పాలనలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఎదుర్కుంటున్న సమస్యల గురించి నాకు అవగాహన ఉంది. జగన్ ప్రభుత్వం మిమ్మల్ని అనేక విధాలుగా వేధిస్తుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు న్యాయం చేస్తాం. ఉన్నత విద్యావిధానాన్ని సంపూర్ణంగా ప్రక్షాళన చేస్తాం. విద్యార్థుల భవిష్యత్తు, రానున్న టెక్నాలజీ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా సిలబస్ ను మారుస్తాం. ఇప్పటికే యువతతో ముఖాముఖి అయిన సందర్భాల్లో ఈ విషయాన్ని ప్రస్తావించాను. ప్రతి ఒక్కరికీ విద్య అందేలా చర్యలు తీసుకుంటాం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో నాణ్యమైన విద్య అందించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటాం. ఏ విద్యార్థీ డిగ్రీతో తమ చదువులు ఆపకుండా పీజీ చదువుకునేందుకు ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్స్





మెంట్ పథకాన్ని అమలు చేస్తాం. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేసే పథకాలను తక్షణమే రద్దు చేస్తాం. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేసి, విద్యార్థి తల్లిదండ్రులు ఫీజులు కట్టడానికి ఇబ్బందులు లేకుండా చేస్తాం. సాధారణ ఫీజులతో గ్రామీణ ప్రాంత యువతకు విద్యనందించే విద్యాసంస్థలను ఆదుకుంటాం.

**యువనేతను కలిసి సమస్యలను విన్నవించిన పుట్టపర్తి మహిళలు**

పుట్టపర్తి నియోజకవర్గం రామయ్యపేట విడిది కేంద్రంలో నియోజకవర్గ మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై యువనేతను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ పూర్తిగా కరువైంది. ఎన్సీఆర్ బి నివేదిక ప్రకారం మన రాష్ట్రం లో 2019లో 1084 అత్యాచార కేసులు (1104 మంది మహిళలు), 2020 లో 1090 కేసులు (1107 మహిళలు), 2021 లో 1100 పైగా అత్యాచారాలు



జరిగాయి. ఆస్పత్రిలోనే సామూహిక అత్యాచారం, రైల్వే స్టేషన్‌లోనే అత్యాచారం జరుగుతున్నాయి. ప్రభుత్వం మొద్దు నిద్రపోతోంది. దిశ చట్టం పేరుతో చాలా ప్రచారం చేసి చివరకు దిశ చట్టం యాప్‌కే పరిమితమైంది. ఈ యాప్ తో చదువు రాని సామాన్య, వలస కూలీ మహిళలకు రక్షణ దొరకే పరిస్థితి లేదు. వైసీపీ ప్రభుత్వం వడ్డీలేని రుణాలు ఇస్తామని చెప్పి మాటతప్పింది. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల భార్యలు గృహిణులుగా ఉన్నారు. వారిని కూడా పొదుపు సంఘాల్లో చేర్చాలి. ఆడపిల్లలకు కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలి. మహిళల రక్షణకు మరిన్ని బలమైన చట్టాలు తీసుకురావాలి.

**యువనేత నారా లోకేష్ స్పందిస్తూ...**

ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించింది స్వర్గీయ ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీ. శాసనసభకు తొలి మహిళా స్పీకరును పంపిన ఘనత చంద్రబాబుది. పద్మావతి



మహిళా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పిన ఘనత తెలుగుదేశం పార్టీది. మహిళల కోసం 'రాష్ట్ర మహిళా కమిషన్' ను మొదటి సారి ఏర్పాటు చేసింది చంద్రబాబు. 4.75లక్షల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుది. విద్య, ఉపాధి రంగాలలో మహిళలకు 33.33శాతం రిజర్వేషన్లు ఇచ్చింది టీడీపీ. 'దీపం' పథకాన్ని ప్రవేశ పెట్టి పేదింటి మహిళలకు దాదాపు 35 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది చంద్రబాబు. 2014 లో డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేశాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక మహిళ రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. సరిపడ మహిళా పోలీసులను నియమిస్తాం. మహిళలపై దాడులకు పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటాం. వైసీపీ పాలనలో దాడులు చేసి, ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని కేసుల నుండి తప్పించుకున్న వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం. బాధిత మహిళలకు పూర్తి న్యాయం చేస్తాం.

**యువనేతను కలిసిన ఆటో యూనియన్ ప్రతినిధులు**

పుట్టపర్తి నియోజకవర్గం అలపల్లి వద్ద ఆటో యూనియన్ నేతలు యువనేతను కలిసి సమస్యలను విన్నవించారు. ఈ-చలాన్ విధానాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోంది. ఈ ప్రభుత్వం పోలీసులకు టార్గెట్లు పెట్టి ఫైన్లు వసూలు చేయిస్తోంది. చలానాలు చెల్లించకపోతే పెద్దఎత్తున జరిమానాలు వేస్తున్నారు. వాహనమిత్ర కేవలం వందలో పదిమందికి మాత్రమే ఇస్తున్నారు. అది కూడా ఒక ఏడాది ఇచ్చి, మరో ఏడాది ఇవ్వడం లేదు. డీజల్, పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉన్నాయి. రిజిస్ట్రేషన్ ఛార్జీలను ప్రభుత్వం భారీగా పెంచింది. సొంతంగా ఆటో కొనుక్కునే పరిస్థితులు లేవు. జగన్ ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్ ను భారీగా పెంచింది. పుట్టపర్తి, ఓడీసీలో ఆటోస్టాండ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం.



**నారా లోకేష్ మాట్లాడుతూ...**

దోచుకోవడంలో ఈ ప్రభుత్వం ఎవరినీ మినహాయించడంలేదు. జగన్ రెడ్డి టార్గెట్లు ఇచ్చి చలానాలు వసూలు చేయాలని పోలీసులనూ వేధిస్తున్నారు. ఆటోవాళ్ల సంక్షేమం కోసం లైఫ్ ట్యాక్స్ రద్దు చేసింది చంద్రబాబే. మా ప్రభుత్వం రాగానే గ్రీన్ ట్యాక్స్ తగ్గిస్తాం. అడ్డగోలు చలానా విధానానికి టీడీపీ వచ్చాక స్వస్తి పలుకుతాం. ఆటో యూనియన్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమాన్ని అందిస్తాం. మౌలిక సదుపాయాలతో ఆటో స్టాండ్లు ఏర్పాటు చేస్తాం. ప్రమాదంలో చనిపోయిన వారికి చంద్రన్న బీమా ద్వారా రూ.10 లక్షలు ఇచ్చి ఆదుకుంటాం. అంతరాష్ట్ర సరిహద్దుల్లో తిరిగే ఆటోలకు సింగిల్ పర్మిట్లు ఇస్తాం. రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటాం. పెట్రోల్, డీజల్ ధరలు తగ్గిస్తాం.





## నాయీబ్రాహ్మణులకు మండలిలో అవకాశం: నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే నాయీబ్రాహ్మణులకు శాసనమండలిలో అవకాశం కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం పెనుకొండ నియోజకవర్గం జీనబండ్లపల్లి లో గోరంట్ల మండల నాయీబ్రాహ్మణులు లోకేష్ ను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు విన్నవించారు. క్షౌర వృత్తిదారులు, వాయిద్య కళాకారులకు ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన నాయీబ్రాహ్మణులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, శాసనమండలిలో నాయీ బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని, దేవస్థానాల పాలకవర్గాల్లో నాయీ బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ టిడిపి అధికారంలోకిర్ ఆగానే క్షౌర వృత్తిదారులు, వాయిద్య కళాకారులకు చంద్రన్న బీమా పథకం క్రింద రూ. 10 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు.



## సామాజిక న్యాయ చైతన్య పాదయాత్ర పోస్టర్ విడుదల

జిల్లా టీడీపీ కార్యాలయంలో తాడికొండ నియోజకవర్గ తెలుగు యువత, విద్యార్థి విభాగం, ఐటీడిపి కమిటీ సభ్యులతో తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ సమావేశమయ్యారు. ఏప్రియల్ 2 నుండి 20 వ తారీకు వరకు తను తాడికొండ నియోజక వర్గంలో చేపట్టనున్న సామాజిక న్యాయ చైతన్య పాదయాత్ర విజయవంతం చేయాలి. యువత, ఐటీడీపి వారు సమన్వయం చేసుకుంటూ ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పాదయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగినది.

## గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలకు మరో 3 నెలలు సమయం పొడిగించాలి: పరుచూరి అశోక్ బాబు



ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చి నిరుద్యోగుల అభ్యున్నతికి, ఉన్నతికి నిర్ణయాలు తీసుకోవాల్సిన ఏపీపీఎస్సీ వారిని రోడ్డున పడేసేలా వ్యవహరిస్తుంది. ఏపీపీఎస్సీ నిరుద్యోగుల పాలిట శాపంగా మారింది. ఆనాలోచిత నిర్ణయాల వల్ల అస్తవ్యస్థంగా మారింది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 85 రోజులే గడువు ఇవ్వడం సరికాదు. నిరుద్యోగుల జీవితాలతో చేలగాటమాడేలా ఏపీపీఎస్సీ వ్యవహరిస్తుంది. 85 రోజుల్లో మెయిన్స్ పరీక్షకు ఏవిధంగా సిద్ధమవుతారు. ఈ కాలం సరిపోతుందని ప్రభుత్వానికి ఏ సలహాదారుడు చెప్పాడు. ఎటువంటి ప్రయోజనాలు లేని స లహాదారుల మీద ఉన్న శ్రద్ధ రాత్రింబవళ్లు కష్టపడి చదువు తున్న వారి మీద నిరుద్యోగులపై లేదు. కనీసం మరో 3 నెలల సమయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## చంద్రబాబు నాయుడు నిప్పులాంటివారు: పాతర్ల రమేష్

చంద్రబాబును విమర్శించే స్థాయి పేర్ని నానికి లేదని టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ దుయ్యబట్టారు. సోమవారం మంగళగిరిలోని జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...చంద్రబాబు చరిత్ర తెరచిన పుస్తకం లాంటిది. టీడీపీది కొనుగోలు రాజకీయమని పేర్నినాని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. అసలైన నయవంచకులు వైసీపీ నాయకులే. చంద్రబాబు నిప్పులాంటివాడు. దళిత ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఒక దళిత ఎమ్మెల్యే శ్రీదేవిని వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేపై ఎదురుదాడి చేస్తుంటే వైసీపీ లోని దళిత ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు.

## పీలేరు భూఅక్రమాలపై సీఐడీ లేదా సీబీఐ దర్యాప్తు జరపాలి

### సిఎం కు నారా లోకేష్ లేఖ



ప్రభుత్వ భూముల ఆక్రమణలపై దమ్ముంటే సీఐడీ లేదా సీబీఐ విచారణ జరిపించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సవాల్ చేశారు. పీలేరులో భూఅక్రమాలపై తానుచేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానంటూ ముఖ్యమంత్రికి నారాలోకేష్ సోమవారం లేఖ రాశారు. భూ ఆక్రమణలు నిర్ధారిస్తూ గతంలో కలెక్టర్ రూపొం దించిన నివేదికను తన లేఖకు జత చేశారు. పీలేరు ఎమ్మెల్యే శాసనసభలో కోరినట్లు విచారణ జరిపించే దమ్ముందా అంటూ లోకేష్ ఛాలెంజ్ చేశారు. రాష్ట్రంలో భూ మాఫియాకు వ్యతిరేకంగా తెలుగు దేశంపార్టీ నిరంతర పోరాటం కొనసాగిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఈ భూమాఫియా ఏఅవకాశమూ వదలకుండా దోచుకుంటోందని ఆరోపించారు. ప్రభుత్వం భూమాఫియాపై చర్యలు తీసుకోక పోగా సహకరిస్తుండటం విస్మయం కలిగిస్తోందన్నారు. ఒక్క పీలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లోనే 601.37 ఎకరాల భూమిని ఈ భూ మాఫియా దోచుకుందని ఆరోపిం చారు. తెలుగుదేశం పోరాటంతో చిత్తూరు కలెక్టర్ పీలేరులోని డీకేటీ భూములు, ప్రభుత్వ భూముల అక్రమ కబ్జాపై 2021లోనే విచారణ చేయించారు. మొత్తం 601.37 ఎకరాలు ఆక్రమణలకు గురైనట్లు మదనపల్లి సబ్ కలెక్టర్ సవివర నివేదిక సమర్పించారు., సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ తన నివేదికలో సిఫార్సు కూడా చేశారు అని వివరించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులు మాఫియా పట్ల ఉదాసీనంగా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. పీలేరు అసెంబ్లీ సెగ్మెంట్‌లో భూకబ్జాకు పాల్పడిన ల్యాండ్ మాఫియాపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార వైసీపీ నేతలకు భూ మాఫియాతో ప్రమేయం ఉన్నందుకే చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయన్నారు.

## బీసీలకు అండగా నిలుస్తున్న టీడీపీని గెలిపించుకుందాం: కొల్లు రవీంద్ర





తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే బీసీలకు రాజకీయంగా అవకాశాలు లభించాయి. ఆర్థికంగా మెరుగైన జీవితం అందించేందుకు ఎన్టీఆర్ చొరవ తీసుకున్నారు. దాన్ని చంద్రబాబు మరింతగా ప్రోత్సహించారని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బీసీ సాధికార సమితి కన్వీనర్లు, జోనల్ టీడీపీ కో ఆర్డినేటర్స్, సాధికార సమితి కోఆర్డినేటర్స్, పార్లమెంట్ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్లమెంట్ కో-ఆర్డినేటర్స్, పార్లమెంట్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్‌తో సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 3 నుండి మహానాడుకు ముందు సాధికార సమితులు, జోనల్ స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు పూర్తి చేయాలని సూచించారు. జగన్ రెడ్డి అరాచకాన్ని ఎలుగెత్తి చాటే ప్రతి బీసీ గొంతుకకు తెలుగుదేశం పార్టీ అండగా నిలిచిపోరాడుతుందన్నారు. బీసీలను దగా చేస్తున్న జగన్ రెడ్డికి 142 కులాల్లోని 2.52 కోట్ల మంది బీసీలు ఏకమై తగిన గుణపాఠం చెప్పబోతున్నామన్నారు. తాజాగా జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు చుక్కలు చూపించారు. పులివెందులలో కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఆధిక్యం రావడమంటే.. జగన్ రెడ్డిని ఛీత్కరించడమే. అదే విధంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ మహిళ పంచుమర్తి అనురాధను గెలిపించి.. తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతి అని నిరూపించారని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, కార్పొరేషన్ల ద్వారా నిధులు ఇవ్వకుండా దగా చేశారని సమావేశానికి హాజరైన సభ్యులు పేర్కొన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలను అడుగడుగునా అణచివేస్తున్నారు. సబ్ ప్లాన్ నిర్వీర్యం చేశారు. రిజర్వేషన్లు కుదించి సుమారు 17వేల మందికి రాజకీయ అవకాశాలు దూరం చేశారు. కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారు. ఆదరణ పథకాన్ని తుప్పుపట్టించారు. బీసీ భవన్స్, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం నిలిపివేశారు. 26 మంది బీసీ నేతల్ని దారుణంగా హత్య చేశారు. వందలాది మందిపై దాడులకు పాల్పడ్డారు. తప్పుడు కేసులు పెట్టి వేధించారన్నారు.

## లోకేష్ ది లక్కీ లెగ్: డాక్టర్ సుధాకర్ రెడ్డి



రాష్ట్రంలో నలుగురు టిడిపి ఎమ్మెల్సీలు గెలవడంతో పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ ది లక్కీ లెగ్గని తేలిపో యిందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ఒక ప్రకటన లో తేల్చి చెప్పారు. జనవరి 27 న కుప్పంలో ప్రారంభమైన ఆయన పాదయాత్ర ఉమ్మడి చిత్తూరు జిల్లా దాటకముందే మూడు పట్టభద్రుల నియోజక వర్గాలలో టిడిపి అభ్యర్థులు ఎమ్మెల్సీలుగా గెలిచారని చెప్పారు. అనంతపురం జిల్లాలో పాదయాత్ర ప్రారం భం కాగానే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లోను టిడిపి అభ్యర్థి గెలిచారని తెలిపారు. ఇదంతా లోకేష్ పాదయాత్ర మహిమ అన్నది వైకాపా నేతలు గుర్తిం చాలని చెప్పారు. ఈ ఫలితాలను చూసిన తరువాత అయినా మంత్రి రోజా వక్ర బుద్ధితో లోకేష్ పై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. టిడిపి ఏర్పడిన 40 ఏళ్లలో తొలిసారిగా పశ్చిమ, తూర్పు రాయల సీమ పట్టభద్రుల నియోజక వర్గాలలో పార్టీ అభ్యర్థులు గెలిచారని చెప్పారు. రాయల సీమలో " బిడ్డ పుట్టిన వేల గొడ్డు వచ్చిన వేల" అన్న నానుడి ఉందని చెప్పారు. దాని ప్రకారం లోకేష్ పాదయాత్ర ప్రారంభించిన వేళా విశేషం వల్ల నలుగురు ఎమ్మెల్సీ లు అనుకోని విధంగా విజయం సాధించారని చెప్పా రు. వైకాపా నేతలు కోట్లు ఖర్చు పెట్టి ఓట్లు కొనాలని చేసిన ప్రయత్నాలు ఫలించ లేదని తెలిపారు.

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



విద్యావంతులు జగన్ మాయలోపడకుండా, చంద్ర బాబు పక్షాన నిలిచారు. రాష్ట్రంలోని విద్యావంతులు జగన్‌ను ఛీకొట్టాక, అదిచూసి వైసీపీ ఎమ్మెల్యేలు కూడా ఆలోచిస్తున్నారు.

- కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే

## హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న జగన్: పల్లా శ్రీనివాస్



జగన్ రెడ్డి హిందూ మనోభావాలను దెబ్బతీస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందువులు పవిత్రంగా భావించే తిరుమలలో గంజాయి దొరకడం దారుణమని. జగన్మోహన్ రెడ్డికి హిందూ మనోభావాలు అంటే లెక్క లేదు. హిందువులంటే జగన్‌కు చులకన భావమని ఆయన అన్నారు. ఇప్పటివరకూ తిరుమల వెళ్లిన సీఎం లు సతీసమేతంగా తిరుమలకు వెళ్లారు. చులకన భావంతోనే జగన్ అలా వెళ్ళలేదని ఆయన ఆరోపించారు. జగన్ హయాంలో ఏపీ గంజాయి మయమైంది.రాష్ట్రంలో గంజాయి కేసులు పెరుగుతున్నాయి. ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత గంజాయి రవాణా చేస్తున్నారన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో ఉన్న పవిత్ర పుణ్యస్థలం సింహాచలం దేవస్థానం కూడా గంజాయి వ్యాపారం కేంద్రంగా మార్చేసారు అని ఆరోపించారు అల్లూరి సీతారామరాజు జిల్లాని కూడా గంజాయి హబ్ గా తయారుచేసి ఈ రాష్ట్రం పరువు తీస్తున్నారని అన్నారు.

## వికలాంగులను విస్మరించిన ప్రభుత్వం : ఈసరపు వాసు



గత ప్రభుత్వ హయాంలో వికలాంగులకు పెన్షన్ 500 రూపాయలు నుండి 3000 రూపాయలు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని. దేశంలోనే ఇంత పెద్దఎత్తున దివ్యాంగుల కు పెన్షన్ లు ఇచ్చింది టిడిపి ప్రభుత్వమేనని విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం విభిన్న ప్రతిబావంతుల విభాగం అధ్యక్షులు ఈసరపు వాసు అన్నారు. జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పక్కరాష్ట్రం తెలంగాణలో దివ్యాంగులకు ఎటువంటి ఆదాయపు షరతులు లేకుండా రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం కళ్ళు తెరిచి 40% దాటిన సదరం సర్టిఫికేట్ ఆధారం గా అమలు చేయండని ఆయన కోరారు. ప్రభుత్వ ప్రయివేటు సంస్థలలో వికలాంగులకు 4% రిజర్వేషన్ పక్కాగా అమలు చేయాలి. ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న వికలాంగులకు ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ నుంచి మినహాయింపు ఇవ్వాలి. గత టిడిపి ప్రభుత్వం హయాంలో దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమం కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయగా ఇప్పటి ప్రభుత్వం తొలగించింది. వెంటనే పునరుద్ధరించాలన్నారు.

## నిడదవోలులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం : బూరుగుపల్లి



తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని నిడదవోలు నియోజకవర్గం.నిడదవోలు మండలం తిమ్మరాజు పాలెం గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొని, డా . బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన నిడదవోలు టిడిపి ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు. ఈ కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టారు.

## రాష్ట్రాన్ని దోచేస్తున్న జగన్ : మాజీ ఎంపీ కొనకళ్ళ



ఎమ్మెల్యేకోటా ఎమ్మెల్సీఎన్నికల్లో టీడీపీఅభ్యర్థి గెలుపుపై వైసీపీనేతలు. మంత్రులు చాకబారు విమర్శలు చేస్తున్నారని. ప్రజలు ఎన్నుకున్నవాళ్లను డబ్బుతో కొనే అలవాటు జగన్‌కు, అతనిపార్టీకే ఉందని, టీడీపీఎమ్మెల్యేలు 4గురికి ఎంతఇచ్చారో ముఖ్యమంత్రి, అతని బృందమే సమాధానం చెప్పాలని టీడీపీ సీనియర్ నేత, మాజీఎంపీ కొనకళ్ల నారాయణ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "గతంలో తండ్రి అధికారంతో వేలకోట్లు కొట్టేసిన జగన్, ఇప్పుడు ఏకంగా లక్షలకోట్ల ప్రజలసొమ్మును దిగమింగుతున్నాడన్నారు. ల్యాండ్, శాండ్, మైన్స్, వైన్స్, ఎర్రచందనం, గంజాయి, ఇలా అన్నింటినీ తన వ్యాపారాంశాలుగా మార్చుకున్నాడు. వాటితో ఆగకుండా, రాష్ట్రంలోని సహజ వనరులన్నింటినీ లూటీచేస్తున్నాడన్నారు. అప్పులుతెచ్చిన సొమ్మును, రాష్ట్రంకోసం, ప్రజలకోసం వినియోగించకుండా, దాన్నికూడా తనఖజానాకే తరలిస్తున్నాడు. ఇలా ఎటుచూసినా డబ్బు కోసం వెంపర్లాడే జగన్ ఎమ్మెల్యేలను, టీడీపీ డబ్బుతో కొన్నదంటే నమ్ముతారా? జగన్ నియంత్రత్వవిధానాలే అతని పతనానికి బాటలువేస్తున్నాయన్నారు.

## భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా అధికారుల నిర్లక్ష్యం : మాజీ కొండ్రు మురళి



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలను వైసీపీ నేతలు ఏం చేయాలనుకుంటు న్నారని అక్కడ గంజాయి పట్టు బడటం ఏంటని కోండ్రు మురళి మండి పడ్డారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడతూ తిరుమలలో గంజాయి, డ్రగ్స్ విక్రయాలు దారుణమన్నారు. కొండపైన పొగతాగడం కూడా నిషేధమని, అలాంటి ప్రాంతంలో గంజాయి, డ్రగ్స్ దొరకడం అధికారుల వైఫల్య తీరు సిగ్గుచేటన్నారు. కోట్లాదిమంది మనోభావాలను దెబ్బతీసేలా అధికారుల నిఘా వైఫల్యం ఉందన్నారు. గంజాయి తిరుమలకు వస్తుంటే పోలీసు యంత్రాంగం నిద్రపోతోందా అని కోండ్రు విమర్శించారు. టోల్ గేట్ లోని భద్రతా వ్యవస్థ ఏం చేస్తోందని మండిపడ్డారు. కొందరు అధికారులు మామూళ్లకు అటవాటు పడి తెలిసి కూడా తెలియనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి,లోతుగా పరిశీలన చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే తిరుపతి నగరం గంజాయి వనంగా మారిపోయిందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎక్కడ చూసినా యువత గంజాయిని సేవిస్తూ కనిపించడం కలవరపాటుకు గురిచేస్తుందన్నారు. గంజాయిని వెంటనే అరికట్టేలా టీటీడీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయిని అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.నిత్యం గోవింద నామ స్మరణతో వినిపించే చోట అసాంఘిక శక్తులు కార్యకలాపాలకు పాల్పడటంపై పాలకులు సమాధానం చెప్పి తీరాలన్నారు. ఇలాంటి ఘటనలతో వైసీపీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకొనే పరిస్థితి నెలకొందని కోండ్రు ఎద్దేవా చేశారు.

## అశోక్‌గజపతిరాజును కలిసిన వేపాడ

కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు కలిశారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మొదటిసారి జిల్లాకు వచ్చిన వేపాడ చిరంజీవికి అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తన గెలుపునకు సహకరించిన టీడీపీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంపై ఉద్యోగుల్లో అసంతృప్తి ఉందని. అది మాటల్లో చెప్పేవారు కానీ చేతల్లో చూపించారని ఆయన అన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన నాకు చట్టసభల్లో గళం వినిపించే అవకాశం కల్పించిన చంద్రబాబు, లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తానని, విద్యావంతుల ఓట్లతో తమకు ఎలాంటి నష్టంలేదని రాబోయే రోజుల్లో వారే వైసీపీ ప్రభుత్వాన్ని మారుస్తారని టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు అన్నారు.

## సీదిగూడ గ్రామంలో 50 కుటుంబాలు టిడిపిలోకి రాక: నిమ్మక



మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, నారా చంద్ర బాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇదేమి కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం సీది, సొమరల్లి పుబ్బాడ, దోనుబాయి.ల గ్రామ పంచాయతీ లలో జరిగింది. సీతంపేట మండలం సీది పంచాయతీ సీది గూడ గ్రామం నుండి 50 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీ లోకి నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో చేరారు. గ్రామస్థులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో తెలుగుదేశం ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మాకు అభివృద్ధి జరిగేదని.మాకు ఉపాధికల్పన కూడా ఉండేదని. మా పిల్లలకి కూడా భవిష్యత్తు టీడీపీనే అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మాకు ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణతో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ అంటే మోసం. జగన్ అంటే దగా. మద్యపానం. జాబ్ క్యాలెండర్. సిపిఎస్. వీటి అన్నిటిపై మడమ తిప్పిన జగన్.అవినీతిలో ఏపీ అగ్రస్థానం. జగనన్న కాదు జలగన్న. వైసిపి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి.

– బండారు సత్యానందరావు,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు

## రామవరంలో వైసిపి, బీజేపిల నుండి టిడిపిలో చేరిక

### పార్టీలోకి సాదరంగ స్వాగతించిన జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన మన్యం రమణ. పసుపులేటి అప్పన్న దొర. పసుపులేటి శేషగిరి. ర్యాలీ మణికంఠ తదితరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. బిజెపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధర స్వాగతం పలికారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా మద్దతు కోల్పోతుందనడానికి నిదర్శనం నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలనని చదువుకున్న పట్టభద్రులు వైసీపీని చీకొట్టి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీలను గెలిపించారని వైసిపి సొంత ఎమ్మెల్యేలే ముఖ్యమంత్రి జగన్‌ని వ్యతిరేకించి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అనురాధను గెలిపించడం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందనడానికి నిదర్శనమని టిడిపిలోకి వచ్చే వారందరికీ సముచిత స్థానం కల్పిస్తానని జ్యోతుల నెహ్రూ అన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన అయితాబత్తుల, రమణబాబు



అమలాపురం రూరల్ మండలం బండారులంక పేరివారి కాలనీ నందు జరిగిన అగ్నిప్రమాద బాధితులను అమలాపురం అసెంబ్లీ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు. రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు పరామర్శించారు. గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పిచ్చుక శ్యామ్ ఆధ్వర్యంలో మాజీ జడ్పీటిసి. శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టీ శ్రీ చింతా శంకరమూర్తి , మాడా మాదవి. కేబుల్ దుర్గ కార్యకర్తలు సమాకూర్చిన బియ్యం. నిత్యవసర సరుకులను భాదితులకు అందచేశారు. ఈ కార్యక్రమం నందు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు. రాష్ట్ర కార్యదర్శి పెచ్చేటి చంద్రమౌళి.తిక్కిరెడ్డి నేతాజీ. పెచ్చేటి విజయలక్ష్మి. బొర్రా ఈశ్వరరావు. బడుగు సత్యనారాయణ. పాలామూరి ధర్మపాల్ మంద గెద్దయ్య వలవల శివరావు.పుత్సల వరద రాజులు. చింతపట్ల గంగా సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## సేవకు ఫలితమే డాక్టర్ సంకురాత్రికి పద్మశ్రీ పురస్కారం: జ్యోతుల నవీన్



సమాజ సేవలకు గుర్తింపుగా భారతదేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నుండి పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న కిరణ్ నేత్ర విజ్ఞాన సంస్థ వ్యవస్థాపకులు సంకురాత్రి ఫౌండేషన్ అధినేత డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖంని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సోమవారం కిరణ్ కంటి ఆసుపత్రి ఆవరణలో మర్యాద పూర్వకంగా కలిసి సాలువ కప్పి , పుష్పగుచ్చం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా నవీన్ మాటాడుతూ ప్రమాద దుర్ఘటనలో భార్యా పిల్లలను కోల్పోయిన , ఎప్పుడు తన మనోధైర్యాన్ని విడవకుండా సామాజిక సేవతో పలువురిని ఆదుకోవాలనే తపనతో సంకురాత్రి ఫౌండేషన్ స్థాపించి కిరణ్ నేత్ర విజ్ఞాన సంస్థ ద్వారా పేద వర్గాలకు ఉచిత కంటి వైద్య చికిత్సను అంది స్తున్న సేవా తత్పరుడు సమాజ సేవకుడు డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖం పద్మశ్రీ పురస్కారం అందుకోవడం చాలా గర్వకారణ మని. ఆయన అందిస్తున్న సేవలకు మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆయనకు ఆ భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో. తూము కుమార్,అనుకల శ్రీకాంత్. , హాస్పిటల్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మత్తు ఆంధ్రప్రదేశ్‌గా జగన్ పాలన : తోట సీతారామలక్ష్మీ



ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రంలో టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగివద్ద నుండి గంజాయి పట్టుబడడం మత్తు ఆంధ్రప్రదేశ్‌గా జగన్ పరిపాలన మారిందని పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ వ్యాఖ్యానించారు. వారి కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికాప్రకటనలో దుమపానం మద్యపానం నిషేధమైన తిరుమల కొండపై గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయిస్తున్నందున జగన్ అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. జగన్ సొంత బంధువులతో నిర్వహిస్తున్న టిటిడి పాలకమండలి ఆధ్వర్యంలో మత్తు,మద్యం బాబులకు నిలయంగా మారిందని జాతీయ నేరవిభాగాలు చేపట్టిన సర్వేలో ఆంధ్రప్రదేశ్లో మద్యం మత్తు పదార్థాలతో యువత ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని నివేదిక ఇవ్వటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నార్కో ట్రిక్స్ కంట్రోల్ బ్యూరో నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయి రవాణాలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నదని తెలిపారన్నారు. దేశవ్యాప్తంగా పట్టుబడుతున్న గంజాయి మత్తు పదార్థాల రవాణాలో ఆంధ్రప్రదేశ్ నుండే జరుగుతుందని ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకి నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

## తిరుమల పవిత్రతను భ్రష్టు పట్టిస్తున్న వైసిపి ప్రభుత్వం



తిరుమల కొండ పవిత్రపై స్పందిస్తూ ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొండపై డ్రగ్స్. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఇది తిరుమల పవిత్రను బ్రష్టు పట్టిస్తున్న ఘనత జగన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ అన్నారు. స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ పత్రికా సమావేశం నిర్వహించారు. ముందుగా దివంగత వరుపుల రాజా మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం రాజా సతీమణి సత్యప్రభకు ప్రత్తిపాడు ఇన్చార్జ్ ఇచ్చినందుకు చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా మారిందని దేశంలో 7.5 లక్షల కిలోల గంజాయి పట్టుబడితే ఒక్క ఆంధ్ర లోనే 26% శాతం గంజాయి పట్టు బడటం జగన్ రెడ్డి అవినీతి కి పరాకాష్ట. ఎన్నికల ముందు అన్ని వర్గాల ప్రజలను మోస పూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యపానం చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం సీసా ముట్టుకుంటే షాక్ కొట్టి అది తాగిన వ్యక్తి అనారోగ్యం బారిన పడుతున్నారని వారి కుటుంబాల వారు రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక యువతకు ఉద్యోగ కల్పన అని హామీ ఇచ్చి వారిని మోసం చేసిన ఘనత కూడా జగన్ రెడ్డి కే చెందుతున్నారు. రాష్ట్రంలో 28. లక్షల పేదలకు ఇళ్ల స్థలాలు అని ఇప్పటి వరకూ కనీసం 35% శాతం ప్రజలకు ఇవ్వాలేదని ఇళ్ల స్థలాలు కొనుగోళ్లలో వేల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఈ అవినీతి లో ముఖ్యమంత్రి స్థాయి నుంచి వైసీపీ నేతలు అందరికీ భాగస్వామ్యం ఉందని ఆరోపించారు.



తుని నియోజకవర్గం. కోటనందురు మండలం. బొద్దవరం గ్రామంలో రామాలయంలో రాములు వారిని దర్శించుకుని సప్తహ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు. అదే గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త అరుగుల సుకరాజు కుమారుడి వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



అమలాపురం మెట్ల స్వగృహం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి మీడితో మాట్లాడిన అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

పల్నాడులో వైసీపీ అరాచకాలకు అంతులేకుండా పోతుంది. ప్రతి కార్యకర్త సైనికుల్లా పోరాడుతూ అధికార పార్టీ ఆగడాలను అడ్డుకోవాలి. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైసిపిని త్వరలో ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
– యరపతినేని శ్రీనివాసరావు , మాజీ ఎమ్మెల్యే



# వైసిపి అరాచకాలను అడ్డుకునే రోజులు దగ్గరలోనే..



పల్నాడు జిల్లాలో ఎప్పుడు ఎప్పుడు ఎన్నికలు వస్తాయి. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలను ఎప్పుడు తరిమి కొడదామని ప్రజలంతా ఎదురు చూస్తున్నారని మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పల్నాడు, గురిజాల, మాచర్ల లో ఎన్నో అరాచకాలు చేశారని ఈ అరాచకాలను అడ్డుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి రావడం కోసం అలివి కాని హామీలు ఇచ్చారని, ప్రజలు కూడా ఒకసారి చూద్దామని ఓట్లు వేశారని అన్నారు. నేడు ప్రజలంతా ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయి, ఎప్పుడెప్పుడు సైకిల్ కి ఓటు వేద్దామని ఎదురు చూస్తున్నారని అన్నారు. అన్ని రంగాలలో వైఫల్యం చెందిన ఈ వైసిపి పార్టీ ప్రజలకు ముఖం చూపించలేక పరదాలు అడ్డు పెట్టుకొని వెళుతున్నారని అన్నారు. ఏ ప్రాంతానికి పోయిన జగన్మోహన్ రెడ్డి షాపులు మూయించటం, బస్సులలో బలవంతంగా తరలించటం జరుగుతుందని అన్నారు. నాడు మద్యపానం నిషేధం చేస్తానని చెప్పి ఆడబిడ్డలను మోసం చేశారని, నేడు నాంరకం మద్యం తాగి జగన్మోహన్ రెడ్డిని ఆ పార్టీకి చెందిన వారే ఏ విధంగా మాట్లాడుతున్నారో మీ అందరికీ తెలుసు అని అన్నారు. వైసిపి వారు జేబులు నిప్పుకోవడం కోసం 60 లేదా 80 రూపాయలు ఉన్న బాటిల్ నేడు 150 నుండి 250 వరకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని మోసం చేశారు, నిరుద్యోగ యువతను చదువుకుంటున్న విద్యార్థులను మోసం చేశారన్నారు.

# అక్రమ మైనింగ్ మాఫియా పై కలెక్టర్ కు ఫిర్యాదు



పల్నాడు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన స్పందన కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటల రైతులకు నష్ట పరిహారం అందించాలని కలెక్టర్ ను కోరారు.అక్రమ మైనింగ్ మాఫియా పై ఫిర్యాదు చేశారు.అనంతరం చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ....ఆరుగాలం కష్టించి పండించిన పంటలు చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం పంటలను నాశనం చేసిందని చదలవాడ తెలిపారు. పంట నష్టాన్ని అంచనా వేయడంలో అధికారుల మినమేషాలు లెక్కిస్తున్నారని వాపోయారు.ఈ క్రాప్ బుకింగ్ చేయకుండా అధికారులు పంట నష్టం పై తప్పుడు సమాచారం ఇస్తున్నారని చదలవాడ మండిపడ్డారు.నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఒక్కొక్క ఎకరానికి రైతులు 40 వేల పెట్టుబడి పెట్టారని అకాల వర్షం వారి కన్నీళ్లు మిగిల్చిందన్నారు.దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందించి రైతులని ఆదుకోవాలని కలెక్టర్ ను కోరామని తెలిపారు.ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని రైతులకు ఇన్పుట్ సబ్సిడీలు ఎత్తి వేసి,రైతు భరోసా పథకం కింద కేంద్రం 2000 ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇప్పటికి ఇవ్వలేదన్నారు.

# వైసిపిని భూస్థాపితం చేద్దాం: తంగిరాల సౌమ్య





అధికార పార్టీ నేతల అహంకార ధోరణికి,రావణ చేష్టలకు,రాక్షస ఆటలను మట్టుపెట్టి వైసీపి పార్టీని భూస్థాపితం చేసే రోజు అతి దగ్గరలోనే ఉందని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. లింగాలపాడు గ్రామం బీసీ కాలనీ నందు అధికారులు ముందస్తుగా ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా,సమాచారం ఇవ్వకుండా 9 కుటుంబాలను ఆక్రమణలో ఉన్నాయంటూ కూల్చివేయడాన్ని ఖండిస్తూ బాధితులు, గ్రామస్తులు, స్థానిక తెదేపా నేతలతో కలిసి తంగిరాల సౌమ్య ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ నాయకులే ఇళ్లు వేసుకోమంటారు. మళ్లీ వాళ్లే అధికారులు పంపించి ఇళ్లను కూల్చివేయిస్తారు. ఒక ముసలి జంట అందులో భార్య కూలి పనికి వెళితే గాని ఐదు వేళ్ళు నోట్లోకి వెళ్ళని పరిస్థితి.ఆ వృద్ధాప్య జంట రాత్రి సత్రంలో పడుకున్నారు. ప్రతిరోజు ఎక్కడ ఉండాలో ఎక్కడ జీవనం కొనసాగించాలో దిక్కుతోచని స్థితిలో ఆ జంటను చూస్తే ఎవరికైనా కంట కన్నీరు ఆగే పరిస్థితి లేదని అన్నారు.

**లింగాలపాడు బాధితులకు న్యాయం చేయాలి**

నందిగామ మండలం రెవిన్యూ డివిజనల్ వారి కార్యాలయం స్పందన కార్యక్రమంలో లింగాలపాడు గ్రామ కంఠంలో నివసిస్తున్న బీసీల ఇళ్లను నేలమట్టం చేయడంపై వారికి జరిగిన అన్యాయానికి తగిన న్యాయం చేయాలి అంటూ బాధితులు మరియు తెదేపా నేతల బృందం ఆర్డీవో గారికి వినతి పత్రం అందజేయడం జరిగినది

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## కేసు కొట్టివేస్తూ ఉత్తర్వులు..

దేవినేని ఉమామహేశ్వరరావు, జంపాల సీతారామయ్య, రామినేని రాజశేఖర్, చనుమోలు నారాయణ రావు తదితర వ్యక్తులు 26 డిసెంబర్ 2019 వ అమరావతి ఏకైక రాజధాని గా ఉండాలని ధర్నా కార్యక్రమం చేశారని ఇబ్రహీంపట్నం పోలీసు వారు అండర్ సెక్షన్ 143, 341, 188,149 కేసు నమోదు చేశారు. ఆ తదుపరి కోర్టులో సాక్షుల్ని విచారించగా న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణవారందరినీ క్రాస్ ఎక్సామినేషన్ చేసి వాదనలు వినిపించగా, నిందితుల మీద నేరం రుజువుకానందున ఈ రోజు నాలుగవ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోమల వల్లి వారు కేసు కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు



## పార్టీ ఆవిర్భావ వేడుకలపై సమావేశం

తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి శావల దేవదత్ మాట్లాడుతూ మార్చి 29న జరిగే తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి బూత్ లో కొత్త ఫ్లాగ్ పోస్టును సెటప్ చెయ్యండి, లేదా ఇప్పటికే ఉన్న పాత ఫ్లాగ్ పోస్ట్ లను పార్టీ రంగులు వేసి, సరికొత్త జెండాలతో ఎగురవేయడం ద్వారా వాటిని పునరుద్ధరించండన్నారు.



## జగ్గయ్యపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడిపి జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గ్రామంలో పర్యటించి వైసిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను కరపత్రాలలో ముద్రించి ప్రజలకు అందజేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్లో నిధులు వేల కోట్ల రూపాయలను నవ రత్నాలు రూపంలో ఖర్చుచేసింది. గిరిజనులకు నామ మాత్రపు సాయం ఇవ్వకుండా మోసం చేసింది.

- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

## జగన్ పాలనలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి లేదు

### నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాజిద్ ఖాన్



నెల్లూరు నగర మరియు రూరల్ నియోజక వర్గంలో ముస్లిం మైనార్టీలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలలో జాప్యం జరుగుతుందని స్పందనలో కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగిందని నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాజిద్ ఖాన్ అన్నారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న స్పందనలో జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబుని కలవడం జరిగింది. సాజిద్ ఖాన్ మాట్లాడుతూ నెల్లూరు నగర నియోజక వర్గం కోట మిట్ట షాదీ మంజిల్ పూర్తి అయినప్పటికీ ఇప్పటికీ ప్రారంభం కాలేదు ఇది పూర్తిగా నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ పరిధిలో ఆన్లైన్ విధానంలో జరగాలి అలాగే పేదలకు అందుబాటులో ఉండే రకంగా ధరను నిర్ణయించాలన్నారు. గోషా హాస్పిటల్ పనిలో నాసిరకంగా జరుగుతున్నాయని, వాటిని కలెక్టర్ పరిశీలించి త్వరగతిన పూర్తి అయ్యేలా చర్య తీసుకోవాలన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న బారా షహీద్ దర్గాలో ఏటా రొట్టెల పండగ జరిగేటప్పుడు నెల్లూరు నగరపాలక సంస్థ, కలెక్టర్ కార్యాలయం సంబంధించిన అధికారులు పర్యవేక్షించే ప్రదేశంలో అడ్డగోలు నిర్మాణం చేపట్టారు వాటిపై వెంటనే చర్య తీసుకోవాలి. నెల్లూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ ఉపా ధ్యక్షుడు అల్లాబక్షు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు ఏదైనా చేయాలా అనే తపన ఒక టిడిపికే ఉందని. వైసీపీ పార్టీ పూర్తిస్థాయిలో మైనార్టీలను విస్మరించారన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధి, సంక్షేమంగానే రెండు సక్రమంగా జరగాలి అని అంటే టిడిపి ప్రభుత్వం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## అల్లీపురంలో సోమిరెడ్డి పుట్టినరోజు వేడుకలు



అల్లీపురంలో సందడే సందడి కోలాహలంగా సాగిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పుట్టిన రోజు సంబరాలు జరిగాయి. సర్వేపల్లి నియోజక వర్గంతో పాటు జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరైనారు. బైక్ ర్యాలీలు, బాణసంచా మోతలు, అభిమానుల నినాదాలతో హోరెత్తిన అల్లీపురం. భారీ కేకులను తీసుకొచ్చి అభిమాన నేతతో కట్ చేయించి కార్యకర్తలు ఆనందం పంచుకున్నారు. అల్లీపురంతో పాటు వెంకటాచలంలో నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో 250 యూనిట్ల రక్తం దానం అభిమానులు చేశారు.

## గిరిజన సంక్షేమం, సబ్‌ప్లాన్ నిధులపై వైసిపి శ్వేతపత్రం విడుదల చేయాలి : తిరుమలశెట్టి శ్రీను



సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాలు, గిరిజన విభాగం కార్యకర్తలు, నాయకుల సమక్షంలో సంతనూతలపాడు మండల తహాశీల్దార్‌కి గిరిజన సంక్షేమం, సబ్ ప్లాన్ నిధులపై వైసిపి ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని టిడిపి బాపట్ల పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీను వినతి పత్రం అందజేశారు. రెండు రోజుల క్రితం అసెంబ్లీ లో జీవో నెంబర్ 52కి సంబంధించి బిసి ఉప కులాలకు చెందిన బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలోకి చేరుస్తూ తీర్మానం చేశారు . దీనిని పార్లమెంట్ కి పంపుతున్నారు . దీనిని 32 లక్షల గిరిజన జనాభా తరుపున ముక్తకంఠంతో ఖండిస్తు తహాశీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల అభివృద్ధి కోసం దోహద పడకుండా గిరిజనుల హక్కులను కాలరాసే సహించేది లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అధికారంలోకి రాక ముందు 3600 కిలోమీటర్లు పాదయాత్రలో గిరిజనులకు ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు సంబంధించి వ్యవస్థలు ట్రైబల్ కార్పోరేషన్ , గిరిజన సహకార సంస్థ , ఐటీడీఏ లు, ఎస్టీ కమిషన్‌లు అన్నింటినీ నిర్వీర్యం చేశాడన్నారు.

## పవిత్ర తిరుమలలో గంజాయి రవాణ హేయం : పాశం సునీల్ కుమార్



గూడూరు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు,పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానము, ఈ ప్రభుత్వం పాలనలో మందు బాబులకు, గంజాయి రవాణకు నిలయంగా మారింది. ప్రభుత్వం సిగ్గుతో తల దించుకోవలసిన పరిస్థితి వచ్చిందన్నారు.

## అల్లీనగరంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం : ముత్తుముల



ప్రకాశం జిల్లా, కొమరోలు మండలం, అల్లీనగరం పంచాయతీలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొనుచున్న సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పని అయిపోయిందని. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారన్నారు ఇక రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని. రాబోవు సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో అధికారంలోకి రావటం ఖాయమన్నారు.

## రెండోరోజు ప్రజా చైతన్య పాదయాత్రలో కందుల నారాయణరెడ్డి



మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి చేపట్టిన " ప్రజా చైతన్య పాదయాత్ర"కు రెండవరోజు కొనకనమిట్ల మండలంలోని అంబాపురం, బోడపాడు, వాగుమడుగు, బురదపాలెం, చింతగుంట గ్రామాలలో ప్రజలు ఎదురేగి స్వాగతం తెలిపారు. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథిగా ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు విచ్చేసారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు, మార్కాపురం జిల్లా విషయంలో ప్రజలను నిలువున దగా చేసిన వైసీపీ నాయకులను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంకు ఓటు వేస్తే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి , మార్కాపురం జిల్లా ఖచ్చితంగా సాధిస్తానని తెలియజేశారు. పాదయాత్రకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కందుల నారాయణరెడ్డి అన్న గతంలో పాదయాత్రతో ప్రాజెక్టు రెండవ టన్నెల్ సాధించాడని, ఈ వైసీపీ ప్రభుత్వం 2000 కోట్లు కేటాయిస్తేనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని కానీ కంటి తుడుపు చర్యగా మొన్న బడ్జెట్లో 100 కోట్లు కేటాయించారని దీని ద్వారా వైసిపి ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును పాడు పెట్టాలని చూస్తుందని అది గమనించిన నారాయణరెడ్డి అన్న తన పాదయాత్రతో గ్రామ గ్రామాన మండుటెండలో పాదయాత్ర చేస్తూ ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నారని టిడిపి ప్రభుత్వం తోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి సాధ్యమని పిలుపునిచ్చారు.



చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కొండయ్య స్వస్థలం లో టిడిపి నూతన కార్యాలయ శంకుస్థాపన కార్యక్ర మంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజక వర్గ పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు మరియు ఐటీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు మానం శ్రీనివాస్.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



"క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి క్లస్టర్ కో ఆర్డినేటర్లు, మండల కన్వీనర్లు, యూనిట్ ఇన్‌చార్జిలు కృషి చేయాలి. ఇప్పటి నుంచే ఓటర్ల జాబితాను క్షేత్రస్థాయి నాయకులు పరిశీలిస్తూ ఉండాలి.

గౌరు వెంకటరెడ్డి , టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుడు

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి బీటెక్ రవి, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, బొజ్జ మైసూరా రెడ్డి, వేంపల్లి మండల టిడిపి ఆఫీస కి రావడం జరిగింది. అలాగే వారం క్రితం కురిసిన వర్షాలకు.రైతుల పంట పొలాలు.మరియు మామిడి చెట్లు.సమస్యల గురించి మాట్లాడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సింగారెడ్డి.ముని రెడ్డి గారు మరియు మైనార్టీ అధ్యక్షులు తెలంగాణ వల్లి. మరియు టౌన్ అధ్యక్షులు ఆర్వి. రమేష్ గారు. పాపిరెడ్డి . మండల ఉపాధ్యక్షులు. వీరభద్ర. మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్. టీడీపీ నాయకులు. జబిబుల్లా. కత్తులూరు. మల్లి.. ఎస్సీ ప్రధాన కార్యదర్శి. ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దాం



ధర్మవరం నియోజకవర్గంలో ఏప్రిల్ 1.2 వ తేదీలలో జరగనున్న నారాలోకేష్ గారి యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దామని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ధర్మవరం పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఏప్రిల్1, 2 వ తేదీలలో ధర్మవరం లో జరగనున్న నారా లోకేష్ గారి పాదయాత్రపై 40 వార్డుల్లో గల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సమావేశంలో మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో నారా లోకేష్ గారి పాదయాత్రను కనివిని ఎరుగని రీతిలో చరిత్రలో నిలిచిపోయే విధంగా విజయవంతం చేద్దామని అందుకు తగ్గట్టుగా 40 వార్డుల నుండి జన సమీకరణ చేసుకోవాలని అదేవిధంగా పట్టణంలో ఉన్న ప్రతి కుటుంబం నుంచి ఒక్కరిని యువ గళం పాదయాత్రలో పాల్గొనే విధంగా ప్రతి ఒక్క నాయకుడు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి సాగు, సరఫరా



ఇటీవల కాలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం నందు పట్టుబడ్డ గంజాయి సరఫరా పై గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు శ్రీ ఆర్ జితేంద్ర గౌడ్ తన క్యాంపు కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా గంజాయి సాగు.సరఫరా విచ్చలవిడిగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టనట్టు ప్రవర్తిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు... ఈ మత్తు పదార్థలు సరఫరా వల్ల అనేక మధ్యతరగతి కుటుంబాలు నష్టపోతు, యువత వాటికి బానిసలై ఆడపిల్లలపై అత్యాచారాలు చేయడం ఎక్కువ అయిపోయాయని మండిపడ్డారు.. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో గంజాయి సరఫరా చేస్తున్నారంటే, గంజాయి మాఫియాకు వైసిపి నేతలు ఏ విధంగా సహాయకరిస్తున్నారో స్పష్టమవుతుందన్నారు.

# వరదుని విగ్రహం తొలగింపులో విపక్షాలపై చిన్నచూపు ఎందుకో...?



శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తిలో ఉన్న శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణం కోసం మూల విరాట్టు తొలగించే సమయంలో విపక్ష పార్టీలకు చెందిన వారిని ఆహ్వానించక పోవడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తిలో ఎంతో ప్రసిద్ధి చెందిన వరదుని ఆలయంలో మూల విరాట్టు తొలగించే సమయంలో ఇలా విపక్ష సభ్యులకు కనీస సమాచారం ఇవ్వక పోవడం వెనుక ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు.

# బలిజలను బెదిరిస్తే సహించేది లేదు: హరిప్రసాద్



రాజకీయాల్లో పార్టీలు మారడం సర్వసాధారణంగా జరిగే కార్యక్రమం అని పార్టీలు మారిన వారిని అణగతొక్కాలని భయపెట్టాలని చూడటం అవివేకమని ముఖ్యంగా బలిజ సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్ ప్రమీల భర్త నరేంద్రను బెదిరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తీరు మార్చుకోకపోతే అన్ని మండలాల్లో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు చేసి వారి దౌర్జన్యాలను అరికట్టడానికి ముందుంటామన్నారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి దౌర్జన్యాలు, దోపిడీలు, భూములు, ఇసుక, మట్టి దోచుకుంటుంటే కౌన్సిలర్ సహించలేక ఇటువంటి పార్టీలో ఉంటే విలువ పోతుందని తమ వార్డు ప్రజలకు కూడా ఏమీ చేయలేకపోతున్నామని పార్టీ మారాడన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



## పవిత్ర క్షేత్రంలో గంజాయి విక్రయాలా?

సాక్షాత్తు కలియుగ దైవం వెలిసిన తిరుమల పుణ్యక్షేత్రంలోనూ మత్తుమందులు విక్రయించడం ప్రభుత్వానికి సిగ్గుచేటని అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ జాతీయ నార్కోటిక్స్ బ్యూరో గణాంకాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ లోనే అత్యధికంగా గంజాయి తోపాటు వివిధ రకాల మత్తు పదార్థాలు పట్టుబడ్డట్లు వివరిస్తున్నాయి అన్నారు. దీంతో రాష్ట్రంలో ఎంత మేరా మత్తు పదార్థాలు విక్రయాలతో పాటు వినియోగం ఉందో అర్థమవుతుందని ఆయన వివరించారు. కేవలం ప్రభుత్వం అక్రమ సంపాదన పైన దృష్టి సారించి యువత భవిత పై దుష్ప్రభావం చెప్పే విధంగా పాలన కొనసాగిస్తుందని ఉమామహేశ్వర నాయుడు తెలిపారు.



## భూ కబ్జాలపై టిడిపి నాయకుల ధర్నా

పత్తికొండ చెరువు ను వైసిపి నాయకుడు సాబ్జిన్ నూర్ భాషా కబ్జా చేసిన ఘటనపై రైతులు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో స్థానిక నాలుగు స్తంభాల కూడలిలో ధర్నా నిర్వహించారు. కర్నూలు జిల్లా పత్తికొండ చెరువు ను వైసీపీ నాయకుడు కబ్జా చేసిన ఘటనపై స్థానిక ఆయకట్టు రైతులు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పత్తికొండ నాలుగు స్తంభాల కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కబ్జా చేసినటువంటి వైసీపీ నాయకుడు సాబ్జిన్ నూర్భాషపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## పల్లె పల్లెకు ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం

హిందూపురం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన సొంత నిధులతో ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని సేవలో భాగంగా ఈ రోజు హిందూపురం మునిసిపల్ చౌడేశ్వరి కాలనీ 2 వ వార్డు నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో అన్ని వర్గాలకు జగన్ ప్రభుత్వం అన్యాయం చేసింది. వడ్డెర వృత్తి చేసుకునేందుకు గతంలో కేటాయించిన క్వారీలను సైతం వైసీపీ నేతలు కబ్జా చేశారు. కుర్చీలు లేని కార్పొరేషన్లను ఏర్పాటు చేసి దగా చేశారు.

- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

## లోకేష్ వెంట నడిచిన టీడీపీ నేతలు



శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలోని రెడ్డిచెరువుకట్ట విడిది ప్రాంతం నుండి సోమవారం ప్రారంభమైన టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ తో పాటు పాదయాత్ర లో నడవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బెదిరిస్తే సహించేది లేదు



రాజకీయాల్లో పార్టీలు మారడం సర్వసాధారణమని పార్టీలు మారిన వారిని అణగతొక్కాలని భయపెట్టాలని చూడటం అవివేకమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. బలిజ సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్ ప్రమీల భర్త నరేంద్రను బెదిరించడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తీరు మార్చుకోకపోతే అన్ని మండలాల్లో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు చేసి వారి దౌర్జన్యాలను అరికట్టడానికి ముందుంటామన్నారు.
ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి దౌర్జన్యాలు, దోపిడీలు, భూములు, ఇసుక, మట్టి దోచుకుంటుంటే కౌన్సిలర్ సహించలేక ఇటువంటి పార్టీలో ఉంటే విలువ పోతుందని తమ వార్డు ప్రజలకు కూడా ఏమీ చేయలేకపోతున్నామని పార్టీ మారాడన్నారు. కడప మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం స్వర్గీయ ఎన్టీఆర్‌ను కలిసింది మర్చిపోయావా అని గుర్తు చేశారు.
మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి టిడిపిలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరితే రాజీనామా చేయమనో డబ్బు కట్టించాలనో ఎవరూ అడగలేదన్నారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కాపులు, బలిజలకు ఎప్పుడూ వ్యతిరేకమేనని అందుకు నిదర్శనమే కమలాపురం నియోజకవర్గంలో ఏ ఒక్కరికి పదవి కానీ ఉద్యోగం కానీ ఇవ్వకపోవడమేనన్నారు.
పుత్తా నరసింహారెడ్డి ఎంతో మందికి రాజకీయంగా పదవులు ఇచ్చారని, అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలను వేయించారని వారందరూ ఇప్పుడు రవీంద్రనాథ్ రెడ్డికి సేవలు చేస్తున్నారని ఇప్పుడు వారందరినీ నరసింహారెడ్డి బెదించాలా అని ప్రశ్నించారు. పార్టీ మారిన వారిని బెదిరిస్తే బెదిరే ప్రసక్తే లేదన్నారు.

## టిడిపిలో చేరిన వైసీపీ, బీజేపీ అభిమానులు



జగ్గంపేట నియోజకవర్గం రామవరం గ్రామంలో ఇతర పార్టీల నుండి జగ్గంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ఉగాది పండుగ దగ్గర నుండి తెలుగుదేశం పార్టీలో చేరే కార్యకర్తల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ జగ్గంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తన సత్తా చాటుకుంటుంది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అప్పలరాజు, మాజీ వైస్ ఎంపీపీ మారిశెట్టిభద్రం, జీను మణిబాబు మొదలైన వారు పాల్గొన్నారు.

# ఓటమిని జీర్ణించుకోలేక దళిత ఎమ్మెల్యే పై దాడి



ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటమిని జీర్ణించుకోలేక వైసిపి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు హలహార్వి దావీదు, నందవరం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు ముగతి బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టభద్రులు మరియు ఎమ్మెల్యేల కోట ఎమ్మెల్సీ ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత భావం రావడంతో ఘోర పరాజయం అయినా వైసిపి నాయకులు జీర్ణించుకోలేక తాడికొండ నియోజకవర్గం దళిత ఎమ్మెల్యే అయిన ఉండవల్లి శ్రీదేవిని టార్గెట్ చేసుకొని పార్టీ ఆఫీస్‌పై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. కేవలం ఒక దళిత ఎమ్మెల్యే కావడంతో ఇలాంటి దాడులు చేయడం సరైంది కాదని స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల గడిచిన దళితుల నాయకులు, ప్రజల పైన దాడులు జరుగుతున్నాయన్నారు.
రాజ్యాంగబద్ధంగా ఎన్నుకున్న శాసనసభ్యురాలు అయిన ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పార్టీ ఆఫీస్‌పై దాడి చేయడం అప్రజాస్వామ్యమని అందులో భాగంగా చేస్తున్న కుట్రలోకి భాగమని తెలిపారు.
రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వైఎస్సార్సీపీ చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలో క్రాస్ ఓటింగ్ పాల్పడ్డారని అధిష్టానం తెలిసినప్పటికీ అధిష్టానానికి తెలిసిన వైసీపీ నాయకులు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో వారిని ఏమి చేయలేక ఓ దళిత ఎమ్మెల్యే కావడంతో వారిపైన దాడి చేయకపోవడం వెనక ఉన్న అంతర్యం ఏమిటని దాడికి పాల్పడిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఉండవల్లి శ్రీదేవి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.
రాబోయే 2024లో దళితులు ఆగ్రహానికి గురికాక తప్పదని తెలిపారు.

## టీడీపీని విమర్శించే స్థాయి మద్దాళి గిరికి లేదు: మన్నవ మోహనకృష్ణ



తెలుగుదేశం పార్టీ గుర్తుపై గెలిచి పదవుల కోసం, అధికారం కోసం ఆశపడి జగన్ పంచన చేరేందుకు మద్దాళి గిరి ఎంతకు అమ్ముడు పోయాడో కూడా రాష్ట్ర ప్రజలకు చెబితే బాగుంటుందని, అలాకాకుండా తాడేపల్లి స్క్రిప్ట్ ప్రకారం టీడీపీపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మద్దాళి గిరి వ్యాఖ్యలపై స్పందించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ పార్టీ తనను కొనుగోలు చేయడానికి ఆఫర్ చేసిందంటూ గిరిధర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తన వ్యక్తిగత లబ్ధి కోసం రాజకీయ జీవితాన్ని కల్పించిన పార్టీకి ద్రోహం చేయడమే కాకుండా నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు, రాజధాని రైతులను మోసం చేసిన గిరిధర్ కూడా టీడీపీపై బురదచల్లే ప్రయత్నం చేయడం వింతగా ఉందన్నారు. తన సామాజిక వర్గానికి చెందిన ఆర్యవైశ్య నేతలు సుబ్బారావు గుప్తాను వైసీపీ ప్రభుత్వం టార్గెట్ చేసి ఇబ్బందులకు గురిచేసినా కనీసం స్పందించలేని నీలాంటి వ్యక్తులు కూడా మీడియా ముందుకు రంకెలు వేయడం బాధాకరం. తన తండ్రి వై.ఎస్.ఆర్ కు అత్యంత అప్తుడిగా మెలిగి ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా పనిచేసిన కొణిజేటి రోశయ్య గారు చనిపోతే కనీసం వారి కుటుంబాన్ని కూడా పరామర్శించలేని నీచచరిత్ర కలిగిన నాయకుడి దగ్గర మెప్పు కోసం మా పార్టీపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదనే విషయం గుర్తుంచుకోవాలి. ఎవరెన్ని ఆరోపణలు చేసినా వైసీపీ నాయకత్వాన్ని గాని, ముఖ్యమంత్రి జగన్ గాని సొంత పార్టీ ఎమ్మెల్యేలే నమ్మే పరిస్థితి లేదని ఆయన అన్నారు.

## యువతను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్య పరుస్తుంది: బుద్ధప్రసాద్

గంజాయి మత్తులో యువతను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్య పరుస్తుందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం అవనిగడ్డలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి సాగుకు వైసీపీ నేతలు ప్రోత్సాహమిస్తున్నారని, అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే ఊరూరా గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. చివరికి పరమ పుణ్యక్షేత్రమైన తిరుమలలో కూడా గంజాయి లభ్యమవుతుందంటే ప్రభుత్వ ప్రోత్సాహం లేకుండా సాధ్యమవుతుందా అని ప్రశ్నించారు. అవనిగడ్డ నియోజకవర్గంలో సైతం గ్రామగ్రామాన గంజాయి లభ్యమవ్వడం విచారకరమని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన యువతరం గంజాయి, డ్రగ్స్ కి బానిసలు అవ్వడం ఆందోళనకరమని బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉదాసిన వైఖరి, అక్రమార్కులకు అండగా నిలిచే వైఖరి దీనికి కారణమవుతుందని అన్నారు. తల్లిదండ్రులు మెలకువతో వ్యవహరించకపోతే తమ పిల్లల భవిష్యత్తు అంధకారమవుతోందని, ఇప్పటికైనా సమాజం మేల్కొని గంజాయి, డ్రగ్స్ వాడకంపై పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# సంపాదకీయం



## డ్వాక్రా రుణాల రద్దుపై జగన్ శుద్ధ అబద్ధాలు

డ్వాక్రా పథకం ద్వారా మహిళలను ఉద్ధరిస్తున్నట్టు, వారికి ఆర్థికంగా స్వాలంబన చేకూరుస్తున్నట్టు సీఎం జగన్ చెబుతున్న మాటలు వట్టి బూటకమని గణాంకాలు తెలుపుతున్నాయి. డ్వాక్రా మహిళల రుణాలు రద్దు చేస్తున్న విషయంలో జగన్ చెబుతున్న లెక్కలు కూడా శుద్ధ అబద్ధమని తేలింది. రాష్ట్రంలో కోటి 14లక్షలమంది డ్వాక్రా మహిళలుంటే, జగన్ కేవలం 79లక్షల మందికి మాత్రమే అరకొర రుణమాఫీ చేశారు. మిగతా 35లక్షల మంది డ్వాక్రా మహిళలకు రుణమాఫీ సొమ్ము ఎగ్గొట్టడం జగన్ వారికి వేసిన టోకరా గానే భావించాలి. 2019 మార్చినాటికి డ్వాక్రా మహిళలకు ఉన్న రుణం మొత్తాన్ని మాఫ చేస్తానని ప్రచార సమయంలో జగన్ హామీ ఇచ్చారు. అన్ని హామీల మాదిరిగానే ముఖ్యమంత్రి అయ్యాక దాన్ని అమలు చెయడమే మర్చిపోయారు. రూ.3లక్షలు రుణం తీసుకున్న గ్రూప్, మార్చి 2019 నాటికి 2.90లక్షలు చెల్లి స్తే, జగన్ ప్రభుత్వం మిగిలిన రూ.10వేలనే మాఫీచేసినట్టు. ఇలా లెక్కలు వేస్తే పదిమంది సభ్యులకు జగన్ చేసిన రుణమాఫీతో ఒక్కొక్కరికీ మిగిలింది కేవలం రూ.1000 మాత్రమే. ఆ వెయ్యిని కూడా జగన్ 4 వాయిదాలుగా ఇచ్చారు. చంద్రబాబు హయాంలో ఇలాంటి వ్యత్యాసాలు లేకుండా ప్రతి డ్వాక్రా మహిళకు రూ.20వేల ఆర్థికసాయం అందేది. డ్వాక్రా రుణాల్ని 4 విడతల్లో మాఫీచేస్తానని మేనిఫెస్టోలో చెప్పిన జగన్, 2022 అక్టోబర్లో ఇవ్వాల్సిన మూడోవిడత సొమ్ముని ఎగవేయడానికి కారణాలు ఏమిటో డ్వాక్రా మహిళలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఎన్.పీ.ఏపై జగన్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమైనది. 2019లో చంద్రబాబు దిగిపోయేనాటికి ఎన్.పీ.ఏ ఉన్నది కేవలం 1.31 శాతమేనని ఎస్.ఎల్.బీ.సీ నివేదికే చెప్పిన విషయం గమనార్హం. దాన్ని18.36శాతం ఉన్నట్టు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యం. 2014లో చంద్రబాబు అధికారంలోకి వచ్చేనాటికి ఎన్.పీ.ఏ16.68గా ఉంటే, ఆయన మెరుగైన పనితీరుతో దాన్ని 1.31శాతానికి చేర్చి డ్వాక్రాసంఘాలకు ఆర్థికపరిపుష్టి చేకూర్చారు. డ్వాక్రా సీ.ఆర్.పీ.ఏలు డ్వాక్రా మహిళలతో కలిసి పనిచేస్తుంటారు. డ్వాక్రా సీ.ఆర్.పీ.ఏలు, సీ.ఏలకు ఉద్యోగ భద్రత కల్పించిన ఘనత చంద్రబాబుది. అయితే, జగన్ హయాంలో ఏకంగా వారిని తొలగించడానికి కుట్రలు చేశారు. 20 సంఘాలకు ఒక సీ.ఏ. ఒక సీ.ఆర్.పీ ఉంటే, దాన్ని 30, 40 సంఘాలకు ఉండేలా జగన్ నిబంధనలు మార్చారు. డ్వాక్రా సంఘాల్ని జగన్ సచివాలయ వ్యవస్థలోకి తీసుకెళ్లాలని చూడటం ముమ్మాటికీ వాటిని నిర్వీర్యం చేయడానికి ఉద్దేశించినట్టిదే. చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తీసుకొచ్చిన డ్వాక్రా సంఘాలంటే సీఎం జగన్‌కు ఏవగింపు. అందుకే అధికారంలోకి రావడానికి డ్వాక్రా మహిళల్ని వాడుకోని. ముఖ్యమంత్రి అయ్యాక వారినే తన సభలు, వైసీపీ సభలు, సమావేశాలకు జనాల్ని తరలించే యంత్రాలుగా మార్చిన మాట మాత్రం నిజం. డ్వాక్రా మహిళలే కాదు, తెలుగు మహిళలు, బాలికలు, యువతుల స్వేచ్ఛ, సమానత్వం, ఆర్థిక స్వావలంబన కోసం చంద్రబాబు కృష చేశారు. పాఠశాలలకు వెళ్లేబాలికలకు ఉచితంగా సైకిళ్లు అందించారు. మహిళలకు దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. మహిళల మానప్రాణాల్ని కాపాడలేని జగన్, వారిని ఉద్ధరిస్తున్నట్టు కట్టుకథలు చెప్పటం ఆశ్చర్యం కలిగిస్తోంది. డ్వాక్రా మహిళల్ని ఆర్థికంగా దెబ్బతీయడమే జగన్ లక్ష్యమని చెప్పక తప్పదు. మద్యపాన నిషేధం చేస్తానన్న వ్యక్తి, రాబోయే 15ఏళ్ల పాటు మద్యం అమ్మకాలపై వచ్చే ఆదా యాన్ని తాకట్టుపెట్టి రూ.25వేల కోట్ల అప్పులు తీసుకొచ్చాడు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల విక్ర యాలు మహిళల రక్షణను ప్రశ్నార్థకంగా మార్చాయి. అమ్మఒడి పేరుతో రూ.13వేలు ఇస్తూ, నాన్న బుడ్డి కింద రూ. 45వేలు లాక్కుంటున్న జగన్ కు మహిళల సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదనే చెప్పాలి. జగన్మోహన్ రెడ్డి రెండు బటన్లు నొక్కుతాడని, ఒకటి నొక్కితే 10రూపాయలు పోతాయని, రెండోది నొక్కితే 100 రూపాయలు వస్తాయని నారా లోకేశ్ చెప్పిన మాటలు నిజంగా అక్షరసత్యాలు.

## రూ.12.50 లక్షల కోట్లు దాటిన ఏపి అప్పులు


యనమల రామకృష్ణుడు
మాజీ మంత్రి

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ప్రతి పౌరుడిపై సగటున రూ.5.50 లక్షల అప్పు భారం మోపింది. ఇప్పటికే రాష్ట్ర అప్పు రూ.12.50 లక్షల కోట్లకు దాటిపోయింది. అయినా అటు కేంద్రం గాని, ఆర్.బి.ఐ గాని ఇంత వరకు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని శాసనమండలి ప్రతిపక్షనాయకుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఈ రాష్ట్రం అధోగతిపాలైంది. ఇంతటి దుర్భర పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు. వైసీపీ ప్రభుత్వం సమస్యల్ని సృష్టించడమే కాకుండా ఆర్థిక వ్యవస్థని కుదేలు చేసింది. ఆర్థిక వ్యవస్థను అధః పాతాళానికి నెట్టిన ఘనత జగన్మోహన్‌రెడ్డిది. అని యనమల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఓపెన్ మార్కెట్ బారోయింగ్స్ పై మూడేళ్ల సీఐజీ రిపోర్టులు తీసుకొని విశ్లేషణ చేయడం జరిగింది. జగన్ రెడ్డి పాలన అంతమయ్యే సమయానికి ఓపెన్ మార్కెట్ బారోయింగ్స్ రూ. 2.5 లక్షల కోట్లకు చేరుకుంటాయి. ఆఫ్ బడ్జెట్ బారాయిన్స్ కూడా దాదాపు 5 సంవత్సరాల్లో ఇంచుమించు రూ. 5 లక్షల కోట్లు అవుతున్నాయి. ఓడి, స్పెషల్ డ్రాయింగ్ అలవెన్సులు మూడు కలిపి ఈ 5 సంవత్సరాల్లో రూ.5 లక్షల కోట్లకు చేరబోతున్నాయి. అన్నీ కలిపి రూ. 12. 5 లక్షల కోట్లకు చేరుకునే ప్రమాదం ఉంది. మార్చి 2024 నాటికి ఔట్ స్టాండింగ్ అప్పులు పెరగనున్నాయి. ఇంత జరుగుతున్నా ఆర్బీఐ ఇంకా అప్పులకు అనుమతులు ఇస్తూనే ఉంది. మరోవైపు రాబోయే భవిష్యత్తు కాలంలో ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు, రోజువారి నిర్వహణ ఖర్చులు భారీగా పెరిగి రూ.15,000 కోట్ల భారం ప్రజలపై పడనుంది. జనాభా పరంగా దేశంలోనే ఏపీ రెండో స్థానంలో ఉంది. ఫలితంగా ధరలు అధికంగా పెరిగాయి. ఐదేళ్లలో రూ.75,000 కోట్ల మేర అదనంగా భారం పడింది. రాష్ట్ర ప్రభుత్వం అధిక వడ్డీలు తీసుకురావడం ఒక్కొక్కరిపై రూ.5.50.000 వరకు అదనంగా భారం పడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ద్వారా ఏటా రూ. 54,000 కోట్లు ఖర్చుపెడుతున్నట్లు లెక్కలు చెబుతోంది. వైసీపీ ఐదేళ్ల పదవీ కాలం పూర్తియే నాటికి సరాసరి ప్రత్యక్ష నగదు బదిలీ పథకం కింద రూ.2,70,000 కోట్లు ఖర్చు పెట్టబోతున్నమని ప్రకటించారు. ప్రభుత్వం సంక్షేమానికి వేల కోట్లు ఖర్చు చేస్తుందని గొప్పలు చెబుతున్నప్పటికి అవి పూర్తిస్థాయిలో ప్రజలకు అందండం లేదని కాగ్ రిపోర్టు లెక్కలు స్పష్టంగా చెబుతున్నాయి. ఇప్పటికే ప్రత్యక్ష నగదు బదిలీ నిర్వహణలో రాష్ట్రం దేశంలో 13వ స్థానంలో ఉంది. స్వయం సంవృద్ధిలో దేశంలోనే ఏపీ 19 వ స్థానంలో ఉంది. రోజు రోజుకు ఆర్థిక అసమానతలు పెరిగిపోతు న్నాయి. 2019-20వ ఆర్థిక సంవ త్సరానికి రూ.48 వేల కోట్ల మేర నిధులు దుర్వినియోగం అయినట్లు కాగ్ తన నివేదికలో పేర్కొంది. 2020-21 వ సంవత్సరానికి సంబంధించిన 1 లక్ష కోట్లకు లెక్కలు బయటకు చూపించలేదు.

## స్టాక్ మార్కెట్లకు తప్పని నష్టాల పయనం

ఫ్యుచర్స్‌పై సెక్యూరిటీస్ ట్రాన్సక్షన్ టాక్స్ పెంపు, ప్రభుత్వం ఆప్షనల్ ట్రేడింగ్, ఈసిబి రేట్లు పెంచిన తర్వాత యూరోపియన్ బ్యాంకింగ్ స్టాక్స్ లలో మార్పులు, సిడిఎస్ పెరుగుదల, విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకునే అవకాశం, అమెరికా ఫెడరల్ బ్యాంకు వడ్డీ రేట్లు పెంచుతుందన్న భయాల మధ్య వరుసగా మూడవ వారాంతంలో కూడా సెన్సెక్స్ నష్టాల్లో ముగిసింది. సెన్సెక్స్ 0.8% శాతం నష్టపోయి 57,527 పాయింట్లు వద్ద ముగిసింది. అలాగే నిఫ్టీ 0.91 శాతం తగ్గి 16,945 వద్ద ముగిసింది. గత ఏడాది జులై నుంచి పోల్చుకుంటే వారాంతపు ప్రాతిపదికన సెన్సెక్స్ ఇంతగా ఎన్నడు పడిపోలేదు. ఫ్రంట్ లైన్స్ టాక్స్ బలహీనంగా ఉండడంతో విస్తృత పరిధి కలిగిన మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1.75 శాతానికి దిగజారింది. అలాగే స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.88 శాతం వద్ద ముగిసింది. 2022 జూలై తరువాత ఈ ఇండెక్స్‌లు ఇంతగా దిగజారడం ఇదే ప్రథమం. విదేశీ మదుపరులు నిరంతరాయంగా తమ పెట్టుబడులను ఉప సంహరించుకోవడం ఈక్విటీ మార్కెట్లలో ఒడిదుడుకులకు కారణంగా చెప్పవచ్చు. బ్యాంకింగ్ రంగంలో వత్తిడి, అభివృద్ధి సూచికల్లో మందగమనం కూడా మరొక కారణంగా చెప్పుకోవాలి. ఈ నెలలో విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసహరణ కొంతమేర తగ్గే అవకాశం ఉంది. ఓపెనింగ్ అప్ డేట్ కొనసాగుతున్నందున విదేశీ మదుపరులు చైనా తప్ప మిగతా మార్కెట్లపై దృష్టి సారించే అవకాశం ఉంది. అందువల్ల మన స్టాక్ మార్కెట్లోకి పెట్టుబడులు ప్రవాహం పెరిగే అవకాశం ఉంది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయినా చైనాలో గత దశాబ్దం కాలంలో తయారీ రంగం బాగా పుంజుకుంది. డిసెంబర్‌లో కోవిడ్ ఆంక్షలు తొలగించడంతో తయారీ రంగంలో ఉత్పత్తి విజృంభించింది. మొన్నటి అకాల వర్షాల కారణంగా పంటల దిగుబడి నష్టాలు అధికంగా ఉండే అవకాశాలు కనిపించడంతో దేశీయంగా ద్రవ్యోల్బణం అదే స్థాయిలో ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఏప్రిల్‌లో రేపో రేటు 25 బేసిక్ పెంచే అవకాశం ఉన్నందున పరిస్థితి కొంచెం క్లిష్టతరంగా మారవచ్చు. మంచి డిమాండ్ ఉన్న కారణంగా బంగారం, వెండివై పెట్టుబడులు పెరగవచ్చు. బంగారం 57,000-61,000 మధ్య, వెండి 68,500-71,500 మధ్య ఉండొచ్చు. ఇకపోతే భారతీయ మార్కెట్ల పరిస్థితి ఏమంత ఆశాజనకంగా ఉండకపోవచ్చు. అంతర్జాతీయ ఆర్థిక రంగంలో కొత్త పెట్టుబడులు, క్రూడ్ ఆయిల్ ధరలు, డాలర్ పరిస్థితిని బట్టి బట్టీ మార్కెట్ల పయనం ఉంటోంది. ఇందులో 4వ త్రైమాసిక ఫలితాలు కూడా కీలకపాత్ర పోషించే అవకాశం ఉంది. శ్రీరామనవమి సందర్భంగా మార్కెట్లకు సెలవు దినం. సంక్షోభ సమయంలో మార్కెట్లలో ఒడిదుడుకులు సహజమే. దీనిని చూసి మదుపరులు భయపడాల్సిన అవసరం లేదు. దీని ముందస్తు హెచ్చరిక వారు భావించాలి. సిలికాన్ బ్యాంక్ పతనం నేపథ్యంలో అందులో ఉన్న బీమా చేయని డిపాజిట్లను వెనక్కి తీసుకుంటామని అమెరికా అధికారులు భరోసా ఇచ్చినందున బెంగ పడవలసిన అవసరం లేదు. వరుసగా మూడో వారం కూడా మార్కెట్లు పతనమయ్యాయి. అయితే రానున్న రోజులు ఆశా జనకంగా ఉండవచ్చునని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.


చెరుకూరి కుటుంబరావు

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఆంధ్రప్రదేశ్‌లో అప్పు రూ.12.50 లక్షల కోట్లు దాటనుంది. ప్రతి ఒక్కరిపై రూ.5.50 లక్షల అప్పు భారం ఉంటుంది. అధిక అప్పులు, ఖర్చులపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. జగన్ పాలన అంతా అప్పులమయం. - యనమల రామకృష్ణుడు

## డిగ్రీ లేకుండా.. బీఎల్ కోర్సులో ఎలా చేరారు?..

### సీతారాంకు టీడీపీ నేత కూన రవికుమార్ ప్రశ్న



ఏపీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంపై టీడీపీ నేత కూన రవికుమార్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారు కొన్ని విలువలు పాటించాలని అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... తమ్మినేని సీతారాంను స్పీకర్‌గా వైసీపీ ప్రతిపాదిస్తే.. టీడీపీ, జనసేన కూడా మద్దతు ఇచ్చిందని... రాజకీయ పార్టీలకు అతీతంగా స్పీకర్ ఉండాలని సూచించారు. సభలో సభ్యుల గౌరవాన్ని కాపాడాల్సిన సీతారాం... స్పీకర్ స్థానానికి ఉన్న ఔన్నత్యానికి తిలోదకాలు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభాపతి స్థానాన్ని తమ్మినేని భ్రష్టుపట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. సీతారాం ప్రవర్తన ప్రపంచమంతా వీక్షిస్తోందన్నారు. 2019లో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌లో ఎలక్షన్ కమిషన్‌కు ఇచ్చిన అఫిడవిట్‌లో డిగ్రీ పూర్తి చేయలేదని నోటరీ చేసి ఇచ్చారన్నారు. 2019లో మహాత్మగాంధీ లా కాలేజీలో లా కోర్సులో చేరారని ఆయన తెలిపారు. అయితే డిగ్రీ పాస్ కాకుండా... బి.ఎల్ కోర్సులో ఏ రకంగా చేరారని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి.. డిగ్రీ పూర్తి చేయకుండా... ఎలా సర్టిఫికేట్ పెట్టారని నిలదీశారు. సర్టిఫికేట్ ఫోర్జరీ చేసి ఉండాలని అనుమానం వ్యక్తం చేశారు. సీతారాంకు సిగ్గు, లజ్జ, పరువు ... విలువలు ఉంటే... తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. స్పీకర్ స్థానం గౌరవం కాపాడాలన్నారు. సీఎం జగన్... సీతారాంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి, సీజేఐ, గవర్నర్, తెలంగాణ గవర్నర్‌కు టీడీపీ తరుపున స్పీకర్‌పై విచారణ జరిపించాలని ఫిర్యాదు చేస్తున్నామన్నారు. జగన్ స్పీకర్ సీతారాం సర్టిఫికేట్‌ల వ్యవహారంపై సీఐడీ ఎంక్వైరీ చేసి విచారణ జరిపించాలని కోరుతూ లేఖ రాయనున్నట్లు కూన రవికుమార్ పేర్కొన్నారు.

## తిరుమలని అపవిత్రం చేసిన వైసిపి: శ్రీనివాసులు రెడ్డి



పరమ పవిత్ర తిరుమలను వైసిపి గంజాయి, మత్తు పదార్థలతో అపవిత్రం చేసిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాక్ష్యాత్తు తిరుమల కొండలో గంజాయి దొరుకతుంటే ప్రభుత్వం ఏమి చేస్తుందని ప్రశ్నించారు. ఆరు నెలలుగా రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా విస్తరించి పోయిందన్నారు. పిల్లలు, యువకులు, విద్యార్థులు గంజాయి భారిన పడి నాశనం అయిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి పైన ప్రతిపక్షాలు మొరపెట్టుకుంటున్న వైసీపీ ప్రభుత్వనికి చలనం లేదని మండిపడ్డారు. సాక్ష్యాత్తు తిరుమల కొండపైన అధికారులే గంజాయిని పట్టుకున్నరంటే కింద నుంచి పైకి ఏ విధంగా వెళుతుందో, దీనిని ఎవరు పోషిస్తున్నారు? ప్రభుత్వ పెద్దల హస్తాలు ఉన్నాయంటూ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. గంజాయి పైన పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేసి సీఐడీ వేయాలని డిమాండ్ చేశారు. అక్రమ గంజాయి రవాణాకు పాల్పడుతున్న దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.

## వ్యవస్థలను నాశనం చేస్తున్న జగన్: వీరాంజనేయస్వామి

జగన్ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని టిడిపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానాన్ని గంజాయికి అడ్డాగా మార్చాని ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. తిరుమల కొండపైకి గంజాయి ఎలావెళ్లింది? సెక్యూరిటీ అధికారులు ఎలాంటి తనిఖీలు లేకుండా కొండపైకి వాహనాల్ని అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. తిరుమలలో గంజాయి దొరకడంతో హిందువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వ వైఫల్యమే దీనికి కారణమన్నారు. రాష్ట్రయువత గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసలు అయ్యారని, వాటివినియోగం బాగాపెరిగిందన్నారు. గంజాయి ఎగుమతుల్లో రాష్ట్రమే దేశంలో మొదటిస్థానంలో ఉందన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల వ్యాపారం అక్రమ రవాణా అంతా జగన్, అతనిపార్టీ వాళ్లే చేస్తున్నారు. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో(ఎన్.సీ.బి) నివేదికప్రకారం 2018లో 6,600 కిలోల గంజాయి పట్టుబడితే, నేడు 2లక్షల600 కిలోల గంజాయిని ఏపీ పోలీసులు పట్టుకున్నారన్నారు. వ్యవస్థలను నాశనంచేస్తున్న జగన్, అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## అది వైఎస్సార్ ఆసరా కాదు.. టోకరానే : ఎమ్మెల్యే నిమ్మల

జగన్ డ్వాక్రామహిళలకు ఇస్తున్నది 'వైఎస్సార్ ఆసరా' కాదు.. ముమ్మాటికీ వైఎస్సార్ టోకరానే అని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరాపథకం గురించి ముఖ్యమంత్రి చెప్పిందంతా పచ్చిబూటకమేనని, వైఎస్సార్ ఆసరాపేరుతో జగన్ డ్వాక్రామహిళలకు వైఎస్సార్ టోకరా వేస్తూ, వైఎస్సార్ బకరాగా మార్చాడని, టీడీపీ ప్రభుత్వంలో సరా సరి బడ్జెట్ కోటి50లక్షలుంటే, దానిలో రూ.23వేలకోట్లు చంద్రబాబు డ్వాక్రా మహిళలకు ఇచ్చాడని, వైసీపీప్రభుత్వబడ్జెట్ రూ.3లక్షలకోట్లకుచేరినా, ఈనాలుగేళ్లలో జగన్ డ్వాక్రా సంఘాలకు ఇచ్చింది కేవలం రూ.12వేల కోట్లేనని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానా యుడు చెప్పారు. "రాష్ట్రంలో కోటి14లక్షలమంది డ్వాక్రామహిళలుంటే, జగన్ కేవలం 79లక్షలమందికి మాత్ర మే అరకొర రుణమాఫీ చేశాడు. 35లక్షలమంది డ్వాక్రామహిళలకు రుణమాఫీ సొమ్ము ఎగ్గొట్టడం జగన్ వారికి వేసిన టోకరాకాదా? 2019 మార్చినాటికి డ్వాక్రామహిళలకు ఉన్న రుణం మొత్తాన్ని మాఫీచేస్తానని జగన్ చెప్పాడు. కానీ ముఖ్యమంత్రి అయ్యాక దాన్ని అమలు చేయలేదు. రూ.3లక్షలు రుణంతీసుకున్న గ్రూప్, మార్చి 2019నాటికి 2.90లక్షలు చెల్లిస్తే, జగన్ ప్రభుత్వం మిగిలిన రూ.10వేలనే మాఫీచేసింది. పదిమందిసభ్యులకు జగన్ చేసిన రుణమాఫీతో ఒక్కొక్కరికీ మిగిలింది కేవలం రూ.1000 మాత్రమే. ఆ వెయ్యిని కూడా జగన్ 4 వాయిదాలుగా ఇచ్చాడు. చంద్రబాబు ఇలాంటి వ్యత్యాసాలులేకుండా ప్రతిడ్వాక్రామహిళకు



రూ.20వేల ఆర్థిక సాయంచేశారు. డ్వాక్రారుణాల్ని 4విడతల్లో మాఫీచేస్తానని మేనిఫెస్టోలో చెప్పిన జగన్, 2022 అక్టోబర్లో ఇవ్వాల్సిన మూడోవిడత సొమ్మును ఎందుకు ఎగ్గొట్టాడో డ్వా క్రా అక్కచెల్లెమ్మలకు సమాధానం చెప్పాలి. " అని నిమ్మల ప్రశ్నించారు. చంద్రబాబు మహిళల ఆర్థికస్వావలంబన కోసం తీసుకొచ్చిన డ్వాక్రాసంఘాలంటే జగన్మోహన్ రెడ్డికి చిన్నచూపన్నారు అందుకే అధికారంలోకి రావడానికి డ్వాక్రామహిళల్ని వాడుకున్నారని దుయ్యబట్టారు. పాఠశాలలకు వెళ్లేబాలికలకు ఉచితంగా సైకిళ్లు, మహిళలకు దీపం పథకం కిందఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మహిళల మానప్రాణాల్ని కాపాడలేని జగన్, వారిని ఉద్ధరిస్తున్నట్లు కట్టుకథలు చెబుతు న్నారన్నారు. డ్వాక్రామహిళల్ని ఆర్థికంగా దెబ్బతీయడమే జగన్ లక్ష్యమన్నారు. జగన్ హాయాంలో ఆడబిడ్డలపై జరిగే అఘాయిత్యాలకు అంతేలేకుండాపోయిందన్నారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల విక్ర యాలు మహిళలరక్షణను ప్రశ్నార్థకంగా మారాయన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు అధికమైతే, జగన్ వారిరక్షణకోసం చేసిందిశూన్యమన్నారు. అమ్మఒడి పేరుతో రూ.13వేలు ఇస్తూ, నాన్నబుడ్డి కింద రూ. 45వేలు లాక్కుంటున్న జగన్‌కు మహిళల సంక్షేమం గురించి మాట్లా డే అర్హతలేదన్నారు.

## తిరుమలలో గంజాయి అమ్మడం సీఎంకు సిగ్గుచేటు: వర్ల



జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం గంజాయిసాగు, అమ్మకాల్లో అగ్రగామిగా ఉందని, దేశంలో ఇతరరాష్ట్రాల్లో జరిగే గంజాయిఅమ్మకాలు ఒకెత్తు అయితే, ఏపీలో జరిగే అమ్మకాలు మరోఎత్తని, అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ ను, గంజాయిప్రదేశ్ గా మార్చినందుకు ముఖ్యమంత్రిసహా, ప్రభుత్వంలోని వారంతా సిగ్గుపడాలని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... "ప్రపంచప్రఖ్యాత పవిత్రక్షేత్రమైన తిరుమలకొండపై గంజాయిపట్టుబడింది. ధూమపానానికి కూడా అనుమతిలేని పవిత్రప్రాంతంలో జగన్మోహన్ రెడ్డి ఏలుబడిలో గంజాయిఅమ్మకాలు జరగడం తెలుగువారికే సిగ్గుచేటు. గంగాధరం అనేఉద్యోగి వద్ద 125గ్రాముల గంజాయి దొరికిం ది. తిరుమలతిరుపతి దేవస్థానం (టీ.టీ.డీ) ప్రాశస్త్యాన్ని ముఖ్యమంత్రి ఎందుకిలా దిగజారుస్తున్నారు. స్వతహాగా క్రైస్తవుడైనంత మాత్రాన జగన్, ఇతరమతాల పట్ల అనుచితంగా ప్రవ ర్తించడం సరైందికాదు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవ్యక్తి ఇతరమతాలను కూడా గౌరవించాలి. టీ.టీ.డీ ఛైర్మన్‌గా వై.వీ.సుబ్బా రెడ్డిని నియమించడమే జగన్ చేసిన పెద్దతప్పు. క్రైస్తవ కుటుంబానికి చెందిన సుబ్బారెడ్డికి ఆగమనియమాలు, ఆచార వ్యవహారాలు, స్వామివారికి జరిగే సేవలు, ఇతరకైంకర్యాల గురించి ఏంతెలుస్తుంది. ఆయనశ్రీమతి కూడా చేతిలో బైబిల్ పట్టుకొనే తిరుమలకు వచ్చారు. అలాంటివారు హైందవధర్మ ఔన్నత్యాన్ని ఎలా పరిరక్షిస్తా రు? వై.వీ.సుబ్బారెడ్డి తప్ప, టీ.టీ.డీ ఛైర్మన్ గా నియమించడానికి జగన్ కు హిందువైన రెడ్డి ఎవరూ దొరకలేదా? మంచినీటిసీసాను కూడా తిరుమలకొండపైకి అనుమతించరు. అలాంటిది గంజాయి పొట్లాలుఎలావెళ్లాయి? టీ.టీ.డీలో పనిచేసేవారే గంజాయి అమ్ముతుంటే, వారిపై చర్యలుతీసుకోరా? పవిత్రమైన తిరుమలక్షేత్రాన్ని పాపభూయిష్టంగా మారుస్తున్న సుబ్బారెడ్డి టీ.టీ.డీ ఛైర్మన్ పదవిలో ఎలా కొనసాగుతున్నారు? సుబ్బారెడ్డి ఏం ఘనకార్యం సాధించాడని మరలా అతన్నే ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి కొనసాగించారు? ఛైర్మన్ ఛాంబరే రా జకీయాలకు అడ్డాగా మారిందని కొండమీద ఉండేవారే చెబుతున్నారు. దేవస్థానప్రాంగణం వైసీపీనాయకుల అడ్డాగా మారింది. మహిళా మంత్రి దర్శనానికి వెళ్లినప్రతిసారీ 300, 400 మందిని తీసుకొనివెళ్లడమేంటి? జగన్ తక్షణమే సుబ్బారెడ్డిని ఛైర్మన్ పదవినుంచి తప్పించాలి. సగంక్రైస్తవం, సగంహిందూ అయిన సుబ్బారెడ్డి టీ.టీ.డీ ఛైర్మన్ గా అనర్హుడు. తిరుమలక్షేత్రం వాటికన్ సిటీలానే ప్రత్యేకమైన పవిత్రక్షేత్రం. తిరుమల కొండపైన సిగరెట్ ప్యాకెట్ కనిపిస్తేనే, చర్యలుకఠినంగా ఉంటాయి. అలాంటిది అక్కడ పనిచేసే గంగాధరం గంజాయిప్యాకెట్లు అమ్ముతుంటే, ప్రభుత్వం స్పందించదా?" అని అయన ప్రశ్నించారు.

ప్రజలు అవయవదానానికి ముందుకు రావాలి. దేశంలో అవయాల కోసం ఎదురు చూస్తున్న వారు చాలా మంది ఉన్నారు. అవయవదాన ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రభుత్వం ఏకీకృత విధానాన్ని తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తుంది.
- నరేంద్రమోదీ. ప్రధానమంత్రి



# ఇతర పిటిషన్లతో కవిత పిటిషన్ ట్యాగ్

## ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణం కేసులో 'సుప్రీం'

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో మనీలాండరింగ్ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకురాలు కె కవిత దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం విచారించింది. ఇతర పిటిషన్లతో కవిత పిటిషన్‌ను ట్యాగ్ చేసింది.

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లను సవాల్ చేస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేత తదితరుల పిటిషన్లను మూడు వారాల తర్వాత విచారిస్తామని న్యాయమూర్తులు జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేల ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళలకు సమన్లు జారీ చేయడంపై సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నేత పి చిదంబరం భార్య నళిని దాఖలు చేసిన ఇదే విధమైన పిటిషన్ పెండింగ్‌లో ఉందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ధర్మాసనానికి తెలియజేశారు. సొలిసిటర్ జనరల్



తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) ఎస్.వి. రాజు నళినీ చిదంబరం పిటిషన్‌ను దాఖలు చేసిన తర్వాత, సమన్లకు సంబంధించిన నిబంధనలను పూర్తిగా కవర్ చేసే మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని నిబంధనలను సమర్థిస్తూ ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ తీర్పును ఆమోదించింది. అన్ని పిటిషన్లను కలిపి విచారిస్తే సముచితమని ధర్మాసనం పేర్కొంది. మూడు వారాల తర్వాత ఈ అంశాన్ని జాబితా చేస్తుంది. బెంచ్ అనుమతించిన ఈ అంశంపై వివరణాత్మక నోట్‌ను దాఖలు చేయడానికి మెహతా అనుమతి కోరారు. అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని, ఈడీ జారీచేసిన సమన్లను సవాలు చేస్తూ కవిత పిటిషన్‌ను విచారించేందుకు మార్చి 15న సుప్రీంకోర్టు అంగీకరించింది. మార్చి 11న 44 ఏళ్ల బీఆర్ఎస్ నాయకురాలు తన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయడానికి ఈడీ ఎదుట హాజరయ్యారు. మార్చి 16న మళ్లీ విచారణ కోసం పిలిపించారు. ఆమెను చివరిసారిగా మార్చి 21న సుమారు 10 గంటల పాటు ప్రశ్నించారు. తనపై వచ్చిన ఆరోపణలన్నింటినీ బీఆర్ఎస్ నేత ఖండించారు. కవిత, విచారణ సందర్భంగా. ఈ కేసులో అరెస్టయిన హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త అరుణ్ రామ్ చంద్రన్ పిళ్లై చేసిన ప్రకటనలను ఎదుర్కొన్నారు. మనీలాండ రింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద కవిత వాంగ్మూలాన్ని నమోదు చేశారు. పిళ్లైని ముందుగా అరెస్టు చేశారు. 2021న విజయ్ నాయర్‌ని కలిశారు." ఈ కేసులో నాయర్‌ను ఈడీ, సీబీఐ రెండూ అరెస్ట్ చేశాయి. బుచ్చిబాబును సీబీఐ అరెస్ట్ చేసింది.

# యువమోర్చా కార్యకర్త హత్యకేసులో ఎన్ఐఏ చార్జిషీటు

బీజేపీ కార్యకర్త పవీణ్ కుమార్ నెట్టారు హత్యకేసులో సోమవారం 20 మందిపై ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానంలో ఎన్ఐఏ చార్జిషీటు సమర్పించింది. రెండుసార్లు పవీణ్ కుమార్ నెట్టారు హత్యకు రెండు ప్రయత్నాలు విఫలం కావడంతో మూడో ప్రయత్నంలో హంతకులు నరికి చంపారు. బీజేపీ యువమోర్చా కార్యకర్త ప్రవీణ్ కుమార్ హత్యపై విచారణ జరుపుతున్న జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దక్షిణ కన్నడ జిల్లా సుల్లియా పట్టణంలోని పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) కార్యాలయాన్ని సీజ్ చేసినట్లు సోమవారం వర్గాలు తెలిపాయి. మూలాల ప్రకారం, సుల్లియాలోని పీఎఫ్ఐ కార్యాలయాన్ని ఉగ్రవాద కార్యకలా పాలకు ఉపయోగించారు. గాంధీనగర్‌లోని ఆలేటి రోడ్డులోని తాహిరా కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులో ఈ కార్యాలయం ఉండేది. ప్రవీణ్ కుమార్ నెట్టారు హత్యకు కార్యాలయంలోనే కుట్ర పన్నినట్లు సంబంధిత వర్గాలు వివరించాయి. మూడో ప్రయత్నంలో ప్రవీణ్‌ను దుండగులు నరికి చంపారు. ఛార్జ్ షీట్‌లో 1,500 పేజీలు, 240 మంది సాక్షుల వాంగ్మూలాలున్నాయి. ఫిబ్రవరిలో జరిగిన హత్య కేసుకు సంబంధించి బంట్వాల్ పట్టణానికి సమీపంలోని ఇడుక్కి గ్రామంలోని మిట్టూరు ఫ్రీడమ్ కమ్యూనిటీ హాల్‌ను ఎన్ఐఏ గతంలో సీల్ చేసింది.

## సావర్కర్‌ను అవమానిస్తే ఉపేక్షించం : ఉద్ధవ్ ఠాక్రే

వీర సావర్కర్ తమకు దైవంతో సమానమని శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే తెలిపారు. సావర్కర్‌ను అవమానిస్తే ఉపేక్షించమని, ఆయన్ని అవమానించడం మానుకోవాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీని ఉద్ధవ్ కోరారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకే మూడు పార్టీల మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) కూటమి - సేన (యుబిటి), కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) ఏర్పడిందని, దాని కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఉత్తర మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ముస్లింలు అధికంగా ఉండే టెక్స్‌టైల్ పట్టణం మాలెగావ్‌లో జరిగిన ర్యాలీలో ఠాక్రే ప్రసంగిం చారు. రాహుల్ గాంధీని రెచ్చగొట్టేందుకు ఉద్దేశపూర్వకంగా ప్రయ త్నాలు జరుగుతున్నాయన్నారు. 2019 పరువు నష్టం కేసులో గుజరా త్‌లోని సూరత్‌లోని కోర్టు రాహుల్‌ను దోషిగా నిర్ధారించిన మరుసటి రోజు, శుక్రవారం లోక్‌సభకు అనర్హుడయ్యారు. తన అనర్హతపై ఢిల్లీలో విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ శనివారం మాట్లా డుతూ, 'నా పేరు సావర్కర్ కాదు, నా పేరు గాంధీ, గాంధీ ఎవరికీ క్షమాపణ చెప్పలేదు' అని అన్నారు. దీనిపై ఉద్ధవ్ కాస్త ఘాటుగానే స్పందించారు.

## 'మోర్బీ' బాధితులకు 50 శాతం పరిహారం జమ చేశాం

మోర్బి కేబుల్ బ్రిడ్జి కూలిన దుర్ఘటనలో బాధితులకు మధ్యంతర నష్టపరిహారం మొత్తంలో 50 శాతం డిపాజిట్ చేసినట్లు ఒరెవా గ్రూప్ గుజరాత్ హైకోర్టుకు సోమవారం తెలిపింది. తొలి విడత (మొత్తంలో 50 శాతం) మార్చి 14న జమచేశామని, మిగిలిన మొత్తాన్ని ఏప్రిల్ 11న లేదా అంతకు ముందు చెల్లిస్తామని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏజే దేశాయ్, జస్టిస్ బీరెన్ వైష్ణవ్‌లతో కూడిన డివి జన్ బెంచ్‌కు కంపెనీ తెలిపింది. గతేడాది అక్టో బర్ 30న మోర్బీలోని మచ్చు నదిపై బ్రిటిష్ కాలం నాటి వంతెన కుప్పకూలగా 135 మంది మృతి చెందారు. 56 మంది తీవ్రంగా గాయపడ్డారు. దాని నిర్వహణకు ఒరెవా గ్రూప్ (అజంతా మాన్యుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్) బాధ్యత వహిస్తోంది.

## మాజీ భార్యపై నవాజుద్దీన్ పరువునష్టం దావా

బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ తన మాజీ భార్య ఆలియా అలియాస్ జైనాబ్ సిద్ధిఖీ, ఆమె సోదరుడు షమాసుద్దీన్ సిద్ధిఖీపై పరువునష్టం దావా వేశారు. తన పరువుకు నష్టం కలిగేలా తప్పుడు ప్రకటనలు చేశారని ఆరోపిస్తూ వారి నుంచి 100 కోట్ల రూపాయల నష్టపరిహారం కోరుతూ బాంబే హైకోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ వ్యాజ్యాన్ని జస్టిస్ రియాజ్ చాగ్లాతో కూడిన సింగిల్ బెంచ్ మార్చి 30న విచారించే అవకాశం ఉంది. తన మాజీ భార్యతో వైవాహిక వివాదంలో చిక్కుకున్న నటుడు, ఆలియా, అతని సోదరుడు తన పరువు తీసేలా ఎలాంటి ప్రకటనలు లేదా వ్యాఖ్యలు చేయకుండా శాశ్వతంగా నిరోధించాలని కోర్టును అభ్యర్థించారు. తన మాజీ భార్య, ఆమె సోదరుడి నుంచి రాతపూర్వక క్షమాపణ కూడా కోరారు.

## మౌనమేలనోయి!

### అదానీపై మోదీకి రాహుల్ ప్రశ్న

అదానీ గ్రూపులో పీపుల్స్ రిటైర్‌మెంట్ ఫండ్‌పై పలు ఆరోపణలు వచ్చినా దానిపై ఎందుకు విచారణ జరపలేదని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సోమవారం ప్రధాని నరేంద్ర మోదీని ప్రశ్నించారు. ట్విట్టర్‌లో రాహుల్ మాట్లాడుతూ, 'ఎల్ఐసీ రాజధాని, అదానీకి! ఎస్‌బీఐ రాజధాని అదానీకి! ఈపీఎఫ్ఓ మూలధనం కూడా, అదానీకి! 'మొదానీ' బహిర్గతం అయిన తర్వాత కూడా ప్రజల పదవీ విరమణ డబ్బును అదానీ కంపెనీల్లో ఎందుకు పెట్టుబడి పెడుతున్నారు?' అని రాహుల్ ప్రశ్నించారు. 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, నో ఇన్వెస్టిగేషన్, నో ఆన్సర్! ఎందుకు అంత భయ'మని ఆయన హిందీలో చేసిన ట్వీట్‌లో ప్రశ్నించారు. అదానీ సమస్యపై ప్రధానిపై రాహుల్ దాడి చేస్తున్నారు. ఈ అంశంపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదానీ అంశంపై తాను ప్రశ్నలు లేవనెత్తడం వల్లే లోక్‌సభకు అనర్హత వేటు వేశారని, అయితే తాను పార్లమెంటుకు జీవితకాలం అనర్హత వేటు వేసినా కూడా కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. సూరత్ కోర్టు పరువు నష్టం కేసులో దోషిగా నిర్ధారించి రెండేళ్ల జైలు శిక్ష విధించిన తర్వాత కాంగ్రెస్ మాజీ చీఫ్ శుక్రవారం లోక్‌సభకు అనర్హుడయ్యారు.

## ఆన్‌లైన్ గేమింగ్

### బ్యాంకు నిధులు దుర్వినియోగంపై సీబీఐ ఛార్జిషీట్




ఆన్‌లైన్ గేమింగ్‌పై విపరీతమైన ఆసక్తితో వివిధ ఖాతాల నుంచి 55 కోట్ల రూపాయలకు పైగా ఎగనామం పెట్టారని, అందులో ప్రధాన భాగం వర్చువల్ బెట్టింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించిన బ్యాంక్ అధికారి, అతని సహచరుడిని సీబీఐ చార్జ్‌షీట్ చేసింది. దురాశ, కుంభకోణం కథగా మారిన దానిలో, ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి బేదాన్సు శేఖర్ మిశ్రా, అతని సహచరుడు శైలేష్ కుమార్ జైస్వాల్ మిశ్రా ఉద్యోగం చేస్తున్న పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్‌లో వివిధ బ్యాంకు ఖాతాల నుంచి వివిధ బెట్టింగ్‌లలోకి నిధులు మార్చడానికి ఫోర్జరీకి పాల్పడ్డారని సీబీఐ ఆరోపించింది. 2021 జూన్ 28 నుంచి ఢిల్లీ యూనివర్శిటీలోని ఖల్సా కాలేజ్‌లోని పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ నార్త్ క్యాంపస్ బ్రాంచ్‌లో పనిచేస్తున్నారు. బ్యాంక్ విచారణ సందర్భంగా మిశ్రా ఒక ప్రకటనలో, ఆన్‌లైన్ గేమింగ్ ప్రయోజనం కోసం అక్రమ బదిలీలు చేయడానికి సహోద్యోగుల బ్యాంకింగ్ ఐడీలను ఉపయోగించినట్లు అంగీకరించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

"వూహాన్‌లోని హునాన్ మార్కెట్‌లో సేకరించిన నమూనాల డేటాను ఈ ఏడాది జనవరి చివర్లో ఆన్‌లైన్ నుంచి తొలగించారు. దాన్ని తిరిగి అందరికీ అందుబాటులో ఉంచాలని చైనాకు చెప్పాం" - టెడ్రోస్ ఘెబ్రెసియస్



# విపక్షం మాటలకు వంతపాడొద్దు

## పాక్‌లో ప్రెసిడెంట్ వర్సెస్ పీఎం

ఇస్లామాబాద్- పాకిస్థాన్ ప్రభుత్వం ముప్పేట దాడిలో ముప్పుతిప్పలు పడుతోంది. ఒకపక్క ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతూ ఐఎంఎఫ్‌ను బెయిలౌట్ కోసం బతిమలాడతూ, మరోపక్క దేశాధ్యక్షుడు అల్వీకి, ప్రధాని షరీఫ్‌కు మధ్య విభేదాలు, ఇంకోపక్క మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సవాళ్లు, ఊరేగింపులతో పాకిస్థాన్ ప్రభుత్వం గుక్క తిప్పుకోలేక గిజగిజలాడుతోంది. ఈ నేపథ్యంలో ఇమ్రాన్‌ఖాన్ వైఖరిని పలువురు మంత్రులు తప్పుపడుతూ ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ)ని నిషేధించాలని, ఇమ్రాన్‌ను తీవ్రవాదిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఆదివారం అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీపై ఎదురుదాడికి దిగారు. దేశాధినేతగా తటస్థంగా ఉండాల్సిన అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ అందుకు భిన్నంగా పీటీఐ కొమ్ముకాస్తున్నారని షెహబాజ్ ఆరోపించారు.



ఇటీవల దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, ఇమ్రాన్ ఖాన్‌పై రాజకీయ నాయకులు, రాజకీయ కార్యకర్తలు, జర్నలిస్టులు బలప్రయోగానికి దిగుతున్నారని గత శుక్రవారం అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీ లేఖ రాశారని షరీఫ్ విమర్శించారు. అధ్యక్షుడిగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించే వరకు పీటీఐ సభ్యుడిగానే అల్వీ ఉన్నారని షరీఫ్ గుర్తుచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పంజాబ్, ఖైబర్ పఖ్తునా?ఫ ఎన్నికలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ (ఈసీపీ)ని ఆదేశించాలని షరీఫ్‌ను అల్వీ కోరారు. ఇందుకు అధ్యక్షుడికి ప్రధాని ఐదుపేజీల లేఖ రాశారు. ఈ లేఖలో అధ్యక్షుడి పక్షపాత వైఖరిని ప్రస్తావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా నిష్పక్షపాతం ప్రదర్శించాల్సిన మీరు ఏకపక్ష, ప్రభుత్వ వ్యతిరేక అభిప్రాయాలను బహిరంగంగా సమర్థిస్తూనే ప్రతిపక్ష పార్టీ పీటీఐ కోసం పనిచేస్తున్నట్లుగా ఉందని షరీఫ్ లేఖలో ప్రస్తావించారు.

మీరు రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అణగదొక్కడానికి చురుగ్గా పనిచేసిన అనేక ఇతర సందర్భాలు ఉన్నప్పటికీ, మీతో సత్సంబంధాలు కొనసాగించడానికి అన్ని ప్రయత్నాలు చేశాను.. అయితే, మీ లేఖలోని విషయాలు, దాని స్వరం, భాష దానిపై స్పందించాల్సిందిగా నన్ను ఒత్తిడి చేశారని లేఖలో పేర్కొన్నాడు. చట్టాన్ని అమలు చేసే సంస్థల చర్యలు చట్టానికి లోబడి ఉన్నాయని షరీఫ్ అన్నారు.

## ఇజ్రాయెల్ రక్షణ మంత్రికి ఉద్వాసన

### పెల్లుబికిన నిరసనలు



జెరూసలెం - ఇజ్రాయెల్ నాయకుడి న్యాయపరమైన సమగ్ర ప్రణాళికను సవాలు చేసినందుకు ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తన రక్షణ మంత్రిని ఆకస్మికంగా తొలగించిన తర్వాత పదివేల మంది ఇజ్రాయెలీలు ఆదివారం రాత్రి ఆగ్రహంతో దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చారు. టెల్ అవీవ్‌లోని నిరసనకారులు ప్రధాన రహదారిలో విధ్వంసం సృష్టించడంతో పాటు పలుచోట్ల దొరికిన వస్తువులను దగ్ధంచేశారు. జెరూసలేంలోని నెతన్యాహు నిరసనకారులతో పోలీసులు ఘర్షణ పడ్డారు. న్యాయవ్యవస్థను సరిదిద్దాలనే నెతన్యాహు ప్రణాళికపై అశాంతి నెలరోజుల సంక్షోభాన్ని తీవ్రం చేసింది. ఇది సామూహిక నిరసనలకు దారితీసింది. రక్షణ మంత్రి యోవ్ గాలంట్‌ను నెతన్యాహు తొలగించడం, ప్రధాన మంత్రి, మిత్రపక్షాలు సమగ్ర ప్రణాళికతో ఈ వారంలో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. పాలక కారలికుడ్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన మొదటి సీనియర్ సభ్యుడు గాలంట్, లోతైన విభజనలు మిలిటరీని బలహీనపరిచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నెతన్యాహు విశ్వాసపాత్రుడు, సాంస్కృతిక మంత్రి మిక్కీ జోహార్, న్యాయవ్యవస్థ సవరణను పాజ్ చేయాలని నిర్ణయించుకుంటే పార్టీ రక్షణమంత్రికి మద్దతు ఇస్తుందని చెప్పారు.

## రాజకీయాల్లో మేమో, ఇమ్రానో తేలిపోతుంది: పాక్ మంత్రి

ఇస్లామాబాద్ - పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు అత్యంత సన్నిహితుడైన పాకిస్థాన్ ముస్లిం లీగ్ (ఎన్) (పీఎంఎల్-ఎన్) సీనియర్ నేత సనావుల్లా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. రాజకీయంగా అతను హత్యకు గురవుతాడో లేక తమ పార్టీ రాజకీయాల నుంచి అదృశ్యం కావడమో తథ్యమని .సనావుల్లా అన్నారు. ఒక చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇమ్రాన్ తమకు రాజకీయ శత్రువని ప్రకటించారు. గత నవంబర్‌లో పంజాబ్‌లోని వజీరాబాద్‌లో జరిగిన ర్యాలీలో తనపై తుపాకీ దాడి నుంచి బయటపడిన ఖాన్, దాడి వెనుక రాణా సనావుల్లా ఉన్నారని ఆరోపించారు. ఈ విధంగా రెండు పార్టీల్లో ఏదో ఒకటే రాజకీయాల్లో నిలుస్తుందని పేర్కొన్నారు. రెండు పార్టీల్లోనూ ఏదో ఒకటే మనుగడలో ఉండేలా ఇమ్రాన్‌ఖాన్ రాజకీయాలను తీసుకొచ్చారని సనావుల్లా పేర్కొన్నారు.

## కాలిఫోర్నియా గురుద్వారాలో కాల్పులు: ఇద్దరికి గాయాలు



కాలిఫోర్నియా - అమెరికాలోని కాలిఫోర్నియాలోని శాక్రమెంటో కౌంటీలోని గురుద్వారాలో ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపారు. ఆలయ ప్రాంగణంలో ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ చోటుచేసుకుందని, అది కాల్పులకు దారితీసిందని పోలీసులు తెలిపారు. యునైటెడ్ స్టేట్స్‌లోని కాలిఫోర్నియాలోని శాక్రమెంటో కౌంటీలోని గురుద్వారాలో సోమవారం ఇద్దరు వ్యక్తులు వ్యక్తిగత శత్రుత్వానికి సంబంధించిన నేరంలో కాల్పులు చోటుచేసుకున్నాయి. బాధితులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. విద్వేషమే ఈ కాల్పులకు దారితీసిందని పోలీసులు చెప్పారు.

## మిసిసిపీలో ఎమర్జెన్సీ ప్రకటించిన బైడెన్

వాషింగ్టన్, రోలింగ్ ఫోర్క్: మిసిసిపి డెల్టాను తాకిన భీకరమైన టోర్నడో, తుపాను వర్షాలతో ఆ రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని (ఎమర్జెన్సీ) విధిస్తున్నట్లుగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆదివారం తెల్లవారుజామున ప్రకటించారు. జరిగిన నష్టాన్ని హృదయ విదారకంగా ఆయన అభివర్ణించారు. శుక్రవారం రాత్రి వీచిన తీవ్ర గాలులు, కురిసిన భారీవర్షానికి నష్టపోయిన కరోల్, హమ్‌ఫ్రేస్, మన్రో, షార్కీ కౌంటీలకు సమాఖ్య నిధులు అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. తుపాను మరణాల సంఖ్య 26కు చేరగా, డజన్ల సంఖ్యలో జనం గాయపడ్డారు. రంగంలోకి దిగిన సహాయక బృందాలు చర్యలు ముమ్మరం చేశాయి. వందల సంఖ్యలో జనం ఇళ్లు కోల్పోయి రోడ్డున పడ్డారు. బాధితులకు తాత్కాలిక నివాసాలు, ఇళ్ల మరమ్మతులు, వ్యాపారాల పునరుద్ధరణకు సాయం వంటి చర్యలను సమాఖ్య నిధులతో చేపట్టవచ్చని శ్వేతసౌధం నుంచి వెలువడిన ప్రకటన పేర్కొంది.

## అలీబాబా వ్యవస్థాపకుడి చైనా పర్యటన

బీజింగ్ - అలీబాబా వ్యవస్థాపకుడు జాక్ మా చైనాకు తిరిగి వచ్చి, హాంగ్‌జౌ నగరంలో స్థాపించిన పాఠశాలను సందర్శించినట్లు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ సోమవారం నివేదించింది. యాంట్ గ్రూప్ వ్యవస్థాపకుడు అయిన మా, పాఠశాలతో విద్య, చాట్‌జీపీటీ సాంకేతికత గురించి చర్చించినట్లు సమాచారం. అలీబాబా సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్‌ను కలిగి ఉంది. ఈ వార్త తర్వాత అలీబాబా షేర్లు 4 శాతానికి పైగా పెరిగాయి. మాజీ ఆంగ్ల ఉపాధ్యాయుడు అయిన బిలియనీర్ వ్యాపారవేత్త హాంకాంగ్‌లో కొద్దిసేపు ఆగిన తర్వాత చైనాకు తిరిగి వచ్చారని, అక్కడ అతను స్నేహితులను కలిశాడని, ఆర్ట్ బాసెల్‌ను సందర్శించాడని కూడా నివేదిక పేర్కొంది

## ట్విటర్ సోర్స్ కోడ్ లీక్

న్యూయార్క్ - ట్విట్టర్ సోర్స్ కోడ్ భాగాలు, సోషల్ నెట్‌వర్క్ అమలులో ఉన్న అంతర్లీన కంప్యూటర్ కోడ్ ఆన్‌లైన్‌లో లీక్ అయింది. ఫైలింగ్ ప్రకారం, కోడ్‌ను షేర్ చేసిన వ్యక్తిని, దానిని డౌన్‌లోడ్ చేసిన ఇతర వ్యక్తులను గుర్తించమని గిట్‌హబ్‌ను ఆదేశించాలని కాలిఫోర్నియా ఉత్తర జిల్లాకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కోర్టును ట్విటర్ కోరింది. ట్విట్టర్ లీక్‌పై దర్యాప్తు ప్రారంభించింది. ఈ వ్యవహారాన్ని నిర్వహిస్తున్న ఎగ్జిక్యూటివ్‌లు గత ఏడాది శాన్ ఫ్రాన్సిస్కోకు చెందిన కంపెనీని విడిచిపెట్టారని, ఇద్దరు వ్యక్తులు అంతర్గత విచారణ గురించి వివరించారు.